APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | బుధవారం | 03 డిసెంబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 89 | పేజీలు : 12 | వెల : 5/-



**మున్సిపాలిటీల విలీనం ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం** 2 లో..



## హిల్ట్ పాలసీపై బిఆర్ఎస్ పోరుబాట

- ఎనిమిది బృందాలతో ఆయా ప్రాంతాల్లో పరిశీలన
- నేటి నుంచి రెండ్రోజులు ఎనిమిది బృందాల పర్యటన
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వెల్లడి



**హైదరాబాద్- నీలగిరివార్త :** గ్రేటర్ పరిధిలోని రూ. 5 లక్షల కోట్ల విలువైన పారిశ్రామిక భూములను హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ హిల్ట్ పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. ఇందులో భాగంగా పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా సీనియర్ నాయకులతో కూడిన నిజ నిర్ధారణ బృందాలను నియమించారు. ఈ మేరకు పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్

మిగతా 2వ పేజీలో..






# ఖమ్మం జిల్లా అభివృద్ధి బాధ్యత నాది

- తెలంగాణ ఏర్పాటుకు పునాది పడింది ఇక్కడే
- తెలంగాణ ఇచ్చిన మన్మోహన్ పేరుతో ఎర్త్ వర్సిటీ
- గ్రామాల్లో మంచి సర్పంచ్‌నే ఎన్నుకోండి
- మంత్రులతో కలిసి పనిచేసే వారినే ఆదరించండి
- కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ వర్సిటీకి సిఎం రేవంత్ శంకుస్థాపన



**కొత్తగూడెం- నీలగిరివార్త :** ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపే బాధ్యత తనదేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్తగూడెంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ వర్సిటీని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. 60 ఏళ్ల స్వరాష్ట్ర కలను తీర్చింది ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్.. అందుకే దేశంలో ఉన్న ఏకైక ఎర్త్ సైన్స్ వర్సిటీకి ఆయన పేరు పెట్టామని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి పునాది రాయి పడింది కూడా పాల్వంచోలనే అని అన్నారు. రాష్ట్ర ప్రజల చిరాకాల వాంఛ నెరవేర్చిన మన్మోహన్‌సింగ్ పేరుతో ఎర్త్ సైన్స్ వర్సిటీ ఏర్పాటు చేసుకోవడం గర్వకారణం అన్నారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రంగాలే ప్రపంచపటంలో తెలంగాణను నిలబెడుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. భద్రాచలం రాముల వారి సాక్షిగా చెబుతున్నా.. అన్ని జిల్లాలతో పాటు ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత నాది. పాలనకు ఆయువుపట్టయిన శాఖలన్నీ ఖమ్మం జిల్లా మంత్రుల చేతుల్లోనే ఉన్నాయి. రెండేళ్ల క్రితం మీరంతా ఓట్లేసి గెలిపిస్తేనే.. ప్రజలకు మంచి పాలన అందిస్తున్నాం అన్నారు. మంచి ప్రభుత్వం ఉంటేనే ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం, ఉచిత కరెంట్, రేషన్ కార్డులు వస్తాయి. గ్రామాల్లో సర్పంచ్‌లు కూడా మంచోళ్లు ఉండాలి. మంత్రులతో కలిసి పనిచేసే మంచి సర్పంచి మీ ఊళ్లో లేకపోతే.. గ్రామాలు దెబ్బతింటాయని అన్నారు. రాజకీయ కక్షలు మాని పదేళ్లు అండగా నిలబడండి. తెలంగాణ రాష్ట్రాన్ని

మిగతా 2వ పేజీలో..

## నేషనల్ హెరాల్డ్ కేసులకు భయపడేది లేదు

- సోనియా, రాహుల్‌లకు అండగా మనమంతా ఉన్నాం
- రాహుల్‌ను ప్రధానిని చేయడమే మన లక్ష్యం
- పార్లమెంట్‌లో ఓట్ చోరీపై చర్చ రాకుండా కుట్రలు
- బిఆర్ఎస్ పదేళ్లు పాలించినా ఒక్క ఎయిర్‌పోర్ట్ రాలే
- అభివృద్ధి,సంక్షేమంతో ముందుకు దూసుకెళ్తున్నాం
- పిసిసి సమావేశంలో సిఎం రేవంత్ కీలక ప్రసంగం

**హైదరాబాద్- నీలగిరివార్త :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలపై కేసులు పెడితే భయపడేది లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా టీపీసీసీ సమావేశంలో పలు అంశాలపై మాట్లాడారు. పార్టీ నేతలు, కార్య కర్తలకు కీలక సందేశం పంపిస్తూ పలు రాజకీయ, పరిపాలనా అంశాలపై తన అభిప్రా



యాలు వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాని మోదీ వైఖరి పై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తూ.. కాంగ్రెస్ నాయకత్వానికి మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా

మిగతా 2వ పేజీలో..



## ఓటర్ల జాబితా సవరణపై చర్చకు అంగీకారం

- 8న వందేమాతరం..
- 9న ఎన్నికల సంస్కరణలపై చర్చ
- స్పీకర్ సమక్షంలో అఖిలపక్ష భేటీలో విపక్షాల అంగీకారం

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై చర్చకు కేంద్రం అంగీకరించింది. అయితే ప్రత్యేకంగా 'సర్'పై కాకుండా ఎన్నికల సంస్కరణలు అనే విస్తృత అంశాన్ని సభ ముందు ఉంచనుంది. ఈ మేరకు స్పీకర్ ఓం బిర్లా మంగళవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో కేంద్రం, విపక్షాల మధ్య అవగాహన కుదిరింది. ఆ ప్రకారం డిసెంబర్ 8న వందేమాతరం పై, 9న ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో చర్చ జరుగనున్నట్టు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. 'లోక్‌సభ స్పీకర్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నందున

మిగతా 2వ పేజీలో..

**పీఎంవో సౌత్ బ్లాక్ పేరు మార్పు**

- సేవాతీర్థ్‌గా మారుస్తూ కేంద్రం ఉత్తర్వులు
- రాజ్‌భవన్‌ల పేర్లు లోక్‌భవన్‌లుగా మార్పు

2 లో..

## చకచకా గ్లోబల్ సమ్మిట్ వేదిక

- అవసరమైతే మూడు షిఫ్టుల్లో పనులు చేయండి
- అధికారులను ఆదేశించిన మంత్రి శ్రీధర్‌బాబు
- వేదిక వద్ద ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి

**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ హైదరాబాద్ వేదిక వద్ద పనులు చురుకుగా సాగాలని, అవసరమైతే మూడు షిఫ్టుల్లో పనులు చేపట్టి పూర్తి చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మరి కొద్ది రోజుల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ హైదరాబాద్ వేదికగా జరగనుంది. ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా.. తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమయ్యేలా ఈ సమ్మిట్ ఏర్పాట్లు చేయాలని ఉన్నతాధికారులను మంత్రి డి.శ్రీధర్ బాబు ఆదేశించారు. మంగళవారం ఫ్యూచర్ సిటీ వేదికగా జరుగుతున్న ఈ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా పరిశీలించారు. ఏ ఒక్క చిన్న పొరపాటు జరగకుండా అన్ని విభాగాల సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన స్పష్టం చేశారు. విభాగాల వారీగా అప్పగించిన బాధ్యతలు, వాటి పురోగతిపై



మంత్రి శ్రీధర్ బాబు సమీక్షించారు. పలు దేశాలతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే డెలిగేట్స్, అతిథులు ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టాలని

మిగతా 2వ పేజీలో..



**మూగ బాలుడిపై వీధికుక్కల దాడి**

- తీవ్ర గాయాలతో నీలోఫర్‌కు తరలింపు
- హయత్‌నగర్ శివగింగకాలనీలో చోటుచేసుకున్న ఘటన

2 లో..

## రోహింగ్యాలకు రెడ్ కార్పెట్ ఆహ్వానం పలకాలా?

**అదృశ్యంపై కేసులో సుప్రీం ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** రోహింగ్యా శరణార్థులను వెనకేసుకుని వచ్చేలా పిటిషన్ దాఖలు చేయడంపై సుప్రీం ఆగ్రహం వ్యక్తం చేసింది. రోహింగ్యాల అదృశ్యంపై దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్ విచారణ సంద



ర్భంగా.. సుప్రీంకోర్టుకీలక వ్యాఖ్యలు చేసింది. దేశంలోకి అక్రమంగా ప్రవేశించే వారికి.. న్యాయస్థానం

మిగతా 2వ పేజీలో..

## పవన్ జీ.. క్షమాపణలు చెప్పండి

- లేదంటే తెలంగాణలో మీ సినిమాలు ఆడవ్
- సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి హెచ్చరిక

**హైదరాబాద్- నీలగిరివార్త :** ఎపి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు రాజకీయాలు తెలియవని తెలంగాణ రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పవన్ కల్యాణ్ తెలిసీ తెలియకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. డిప్యూటీ సీఎం కాగానే ఆయన ఏదేదో మాట్లాడుతున్నారని తెలిపారు. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోనసీమలో పర్యటించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్య లకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళ వారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. తెలం గాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పా లంటూ



డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఆయన డిమాండ్ చేశారు. పవన్ క్షమాపణ చెబితే.. తెలంగాణలో ఆయన సినిమా ఒకటి, రెండు రోజులు ఆడుతుందన్నారు. లేకుంటే సినిమాలు ఆడవని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. పవన్ కల్యాణ్ సోదరుడు చిరంజీవి సూపర్ మ్యాన్ అని ఈ సందర్భంగా అభివర్ణించారు. ఆయనకు రాజకీయాలతో సంబంధం లేదని గుర్తు చేశారు. అన్ని తెలుసుకుని మాట్లాడితే మంచిదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు మంత్రి హితవు

మిగతా 2వ పేజీలో..

**గద్వాల ఎస్సీ హాస్టల్‌లో దారుణం**

- కలుషిత ఆహారం తిని విద్యార్థులకు అస్వస్థత
- 15 మంది ఆస్పత్రికి తరలింపు

2 లో..

**బీమా సొమ్ము కోసం అన్నను చంపిన తమ్ముడు**

- ప్రమాద కేసు దర్యాప్తులో విస్తుపోయే నిజం
- హత్యగా తేలిన రోడ్డు ప్రమాదం
- కరీంనగర్ జిల్లాలో వెలుగులోకి వచ్చిన ఘటన

2 లో..

## డిమాండ్‌కనుగుణంగా విద్యుత్ సరఫరా

- ఆర్టీసీకి మరో వెయ్యి ఇవి బస్సులు
- అందుకు అనుగుణంగా ఛార్జింగ్ స్టేషన్లు
- విద్యుత్ భారం తగ్గేలా ఎంవోయూలు
- గత ప్రభుత్వం తీరుతో 9వేల కోట్ల భారం
- విద్యుత్ పొదుపుపై ప్రజల్లో అవగాహన
- విద్యుత్ ఉత్పత్తి, పంపిణీపై సిఎం చంద్రబాబు సమీక్ష

**అమరావతి- నీలగిరివార్త :** ఆర్టీసీకి మరో వెయ్యి ఈవీ బస్సులు వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు ఏపీ ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సచివాలయంలో విద్యుదుత్పత్తి, పంపిణీలో వ్యయం తగ్గింపు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ట్రాన్స్‌మిషన్ నష్టాలను గణనీయంగా తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్



కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఎంవోయూలు కుదుర్చుకోవాలి. ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఎంవోయూలు చేసుకోవాలి. రాష్ట్రంలో పీఎం కుసుమ్ సహా రూఫ్‌టాప్ ప్రాజెక్టులు వేగంగా అమలు చేయాలి. ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులు 60 రోజుల్లో కార్యాచరణ ప్రారంభించేలా చూడాలన్నారు. ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాది ప్రోత్సాహకాలు కొనసాగించాలి. థర్మల్ పవర్ స్టేషన్లలోని బూడిదను వివిధ అవసరాలకు వినియోగించాలి. ప్రభుత్వ

మిగతా 2వ పేజీలో..

# ప్రధాని కార్యాలయం సౌత్ బ్లాక్ పేరు మార్పు

- సేవాతీర్థ్‌గా మారుస్తూ కేంద్రం ఉత్తర్వులు
- రాజ్‌భవన్‌ల పేర్లు లోక్‌భవన్‌లుగా మార్పు



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** తెలంగాణలోని రాజ్ భవన్ పేరు మారింది. రాజ్ భవన్ ను లోక్ భవన్ గా పేరు మార్చారు. అన్ని రాష్ట్రాల్లో రాజ్ భవన్‌లను లోక్ భవన్ లుగా మార్చాలని కేంద్రం ఉత్తర్వులు జారీ చేయడంతో పేరును మార్చారు. ప్రధాన మంత్రి కార్యాలయం భవనం పేరును కేంద్రం ప్రభుత్వం మార్చింది. దశాబ్దాలుగా సౌత్ బ్లాక్ లో కొనసాగుతున్న ప్రధాన మంత్రి కార్యాలయాన్ని ఆధునీకరించి దాని పేరును సేవా తీర్థ్ గా మారుస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే గవర్నర్ల అధికారిక నివాసం రాజ్ భవన్ ను లోక్ భవన్ గా మార్చాలని కేంద్రం సూచించిన సంగతి తెలిసిందే.. ఈ మేరకు పశ్చిమబెంగాల్,తమిళనాడు, గుజరాత్, అస్సాం, కేరళ, త్రిపుర, ఒడిశా రాజ్ భవన్ లను లోక్ భవన్ లుగా మార్చారు. ఇపుడు తెలంగాణ రాజ్ భవన్ పేరు మారింది.

# హిల్ట్ పాలసీతో భూములకు టెండర్

- అనుయాయులకు కట్టబెట్టే కుట్రలు
- మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ విమర్శలు



**హైదరాబాద్- నీలగిరివార్త :** దాదాపు 10 వేల ఎకరాల ప్రభుత్వ భూములను కారు చౌకగా కట్టబెట్టేందుకే హిల్ట్ పాలసీ తీసుకొచ్చారని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ ఆరోపించారు. కేవలం 45 రోజుల్లో ఈ పక్రియ పూర్తి చేసి డబ్బులు దండుకోవాలని లక్ష్యంగా పెటుకున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బండ ప్రకాశ్ మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో పరిశ్రమల స్థాపనకు టీఎస్ఐపాస్ తెచ్చి 15 రోజుల్లోనే అనుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకుందని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం భూ దందా కోసమే హిల్ట్ పాలసీని తీసుకొచ్చిందని ఆరోపించారు. పరిశ్రమలకు భూములు ఇచ్చేటప్పుడే కాదు.. అమ్మేటప్పుడు కూడా ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని సూచించారు. పర్యావరణవేత్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. సోషల్ ఇంపాక్ట్ స్టడీస్ చేయాలనన్నారు. లీజు భూములకు హిల్ట్ పాలసీ వర్తించదని మంత్రి శ్రీధర్ బాబు చెబుతున్నారని బండ ప్రకాశ్ తెలిపారు. మరి జీవోలో మాత్రం 9 వేల ఎకరాలకు పైనే ఎలా ప్రస్తావించారని అడిగారు. బీఆర్ఎస్ పాలనలో ఇలాంటి జీవోలు ఎపుడూ ఇవ్వలేదని.. పారదర్శకమైన విధానం అమలు చేశామని స్పష్టం చేశారు. వ్యవసాయరంగంతో పాటు పరిశ్రమలు నడిపేలా చూడటం ప్రభుత్వ బాధ్యతని అన్నారు. పరిశ్రమలు లేకపోతే ఉపాధి ఎట్ల అని ఆయన ప్రశ్నించారు. పరిశ్రమలు స్థాపించే అవకాశం పారిశ్రామికవేత్తలకు కల్పించాలని సూచించారు. బిడ్డింగ్ ద్వారా ఉపయోగంలో లేని పరిశ్రమల భూములను అమ్మాలని.. చాలా రాష్ట్రాల్లో ఈ పద్ధతి అమలు అవుతోందని తెలిపారు. హిల్ట్ పాలసీ రావడం వెనుక వేల కోట్ల రహస్య ఒప్పందాలు ఉన్నాయని బండ ప్రకాశ్ ఆరోపించారు. ఫ్యూచర్ సిటీ లో ఉపాధి కల్పించే పరిశ్రమలు రావడం లేదని తెలిపారు. ఫిలిం యూనిట్లపై ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు తప్ప మానుఫ్యాక్చరింగ్ యూనిట్స్ రావడం లేదని అన్నారు.

# మూగ బాలుడిపై వీధికుక్కల దాడి

### తీవ్ర గాయాలతో నీలోఫర్‌కు తరలింపు

**హైదరాబాద్- నీలగిరివార్త:** హైదరాబాద్‌లోని హయత్‌నగర్ శివగంగ కాలనీలో ఇంటి ముందు ఆడుకుంటున్న ఏడేండ్ల బాలుడిపై వీధి కుక్కలు దాడి చేశాయి. సుమారు 10 నుంచి 20 కుక్కలు ఎగబడటంతో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. శునకాల దాడిలో అతని చెవి ఊడి పోవడంతోపాటు తల, నడుము, వీపు భాగాల్లో తీవ్రగాయాలయ్యాయి. ప్రకాశం జిల్లాకు చెందిన తిరుపతిరావు, చంద్రకళ దంపతులు గత మూడేండ్లుగా శివగంగ కాలనీలో కిరాయికి ఉంటున్నారు. వారి కుమారుడు ప్రేమ్‌చంద్ పుట్టుకతో మూగవాడు. మంగళవారం ఉదయం తండ్రి మేస్త్రీ పనికి వెళ్లగా, తల్లి ఇంట్లో నీళ్లు పడుతున్నది. ఈ క్రమంలో ఇంటి బయట ఆడుకుంటున్న ప్రేమ్‌చంద్‌పై ఒక్కసారిగా కుక్కలు దాడి చేశాయి. గమనించిన స్థానికులు వాటిని తరిమేసి బాలుడిని రక్షించారు. అనంతరం అతడిని నల్లకుంట ఫీవర్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడి నుంచి నిలోఫర్‌కు పంపడంతో అత్యవసర వార్డులో చికిత్స అందిస్తున్నారు. కాగా, నగరంలో ప్రతిరోజూ ఏదో ఒక చోట చిన్నారులపై వీధి కుక్కలు దాడి చేస్తున్నాయని, జీహెచ్‌ఎంసీ అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# బీమా సొమ్ము కోసం అన్నను చంపిన తమ్ముడు

**కరీంనగర్- నీలగిరివార్త:** జరిగిన ఓ రోడ్డు ప్రమాదంపై దర్యాప్తు చేసిన పోలీసులకు అది హత్యగా తేలింది. ఈ ఘటన కరీంనగర్ జిల్లాలో జరిగింది. బీమా సొమ్ము కోసం ఓ వ్యక్తి.. సొంత అన్నను దారుణంగా హత్య చేసిన ఘటన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జరిగింది. టిప్పర్‌తో ఢీకొట్టి చంపి.. ప్రమాదంగా చిత్రీకరించాడు. మూడ్రోజుల క్రితం జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. నవంబరు 29న రామడుగు మండల కేంద్రానికి చెందిన మామిడి వెంకటేశ్ (39) టిప్పర్ ఢీకొని మృతి చెందినట్టు పోలీసులకు సమాచారం అందింది. శనివారం రాత్రి మట్టి తరలిస్తున్న టిప్పర్ బ్రేక్ డౌన్ కాగా.. వెంకటేశ్ టిప్పర్ ముందు భాగంలో మరమ్మతు చేస్తున్నాడు. ఇది గమనించని మృతుడి తమ్ముడు నరేష్.. టిప్పర్ స్టార్ట్ చేసి ముందుకు నడిపించాడు. వెంకటేశ్‌పై నుంచి టిప్పర్ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు' అని మృతుడి తండ్రి నర్సయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులకు నిందితుడి వ్యవహార శైలిపై అనుమానం రావడంతో మరింత లోతుగా విచారణ జరిపారు. వెంకటేశ్ హత్యకు కుట్ర ప్రణాళికను నిందితులు ఫోన్‌లో వీడియో తీశారు. ఆ వీడియో దొరకడంతో అసలు విషయం వెలుగు చూసింది. ఈ కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. మృతుడు వెంకటేశ్ పేరుతో రెండు నెలల్లోనే 10 కంపెనీలలో రూ.4.14 కోట్ల విలువైన బీమా పాలసీలు నరేశ్ తీసుకున్నట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. బీమా సొమ్ము కోసమే ఈ హత్య జరిగినట్టు పోలీసులు తేల్చారు.

# రోహింగ్యాలకు రెడ్ కార్పెట్ ఆహ్వానం పలకాలా?

మొదటిపేజీ తరువాయి..

అసాధారణ రక్షణలు కల్పించాలా అని ప్రశ్నించింది. రోహింగ్యాలు అదృశ్యమవుతున్నారని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా 'వారికి రెడ్‌కార్పెట్ వేసి.. ఆహ్వానించాలని మీరు కోరుకుంటున్నారా' అని పిటిషనర్‌ను సూటిగా ప్రశ్నించింది. రోహింగ్యాలు సొరంగ మార్గాల ద్వారా భారత్‌లోకి వచ్చి.. ఆహారం, ఆశ్రయం వంటి హక్కులను డిమాండ్ చేస్తున్న విషయాన్ని ప్రస్తావించింది. 'ఉత్తర భారతదేశంలో మనకు చాలా సున్నితమైన సరిహద్దు ఉంది. చొరబాటుదారులు చట్టవిరుద్ధంగా ప్రవేశిస్తే.. వారిని ఇక్కడ ఉంచాల్సిన బాధ్యత మనకు ఉందా?' అని వ్యాఖ్యానించింది.

# గద్వాల ఎస్సీ హాస్టల్‌లో దారుణం

### కలుషిత ఆహారం తిని విద్యార్థులకు అస్వస్థత

**జోగులాంబ గద్వాల- నీలగిరివార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎస్సీ వసతి గృహంలో కలుషిత ఆహారం తిని 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. మంగళవారం ఉదయం అల్పాహారం తిన్న విద్యార్థులు పాఠశాలకు వెళ్లారు. అరగంట అనంతరం విద్యార్థులకు వాంతులు కావడంతో వారిని ఆస్పత్రికి తరలించారు. ఉదయం పెట్టిన ఉప్మాలో పురుగులు వచ్చాయని, ఆ విషయాన్ని వార్డెన్‌కు చెప్పడంతో పారవేశారని విద్యార్థులు తెలిపారు. ఆ తర్వాత అరటిపళ్లు, బిస్కెట్లు తిని స్కూల్‌కి వెళ్లారు. కొద్దిసేపటికే కడుపునొప్పి, వాంతులైనట్లు విద్యార్థులు చెబుతున్నారు.

## మున్సిపాలిటీల విలీనం ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం

**హైదరాబాద్- నీలగిరివార్త :** జీహెచ్‌ఎంసీ విస్తరణకు కీలకమైన 'మున్సిపాలిటీల విలీన ఆర్డినెన్స్'పై గవర్నర్ ఆమోదం తెలిపారు. ఫైల్ ప్రభుత్వానికి చేరడంతో, తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే గెజిట్ విడుదల చేయనుంది. ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం జీహెచ్‌ఎంసీ పరిధిని విస్తరించే తీర్మానం చేసింది. హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాకు ఆనుకొని ఉన్న మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లన్నీ జీహెచ్‌ఎంసీలో విలీనం చేసే ప్రతిపాదనకు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఔటర్ రింగ్ రోడ్ లోపల, బయట ఉన్న 27 పురపాలక సంస్థలను జీహెచ్‌ఎంసీ పరిధిలో చేర్చేందుకు ఆమోదం తెలిపింది. ఈ విలీనానికి అనుగుణంగా జీహెచ్‌ఎంసీ చట్టం, తెలంగాణ మున్సిపాలిటీల చట్టాలలో సవరణలు చేయాలని కూడా నిర్ణయించింది.


# హిల్ట్ పాలసీపై బిఆర్ఎస్ పోరుబాట

మొదటిపేజీ తరువాయి..

టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, క్షేత్రస్థాయి పర్యటనలపై దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వాలు పరిశ్రమల స్థాపన కోసం, ఉపాధి కల్పన కోసం అతి తక్కువ ధరకే కేటాయించిన భూములను, ఇప్పుడు 'మల్టీ యూజ్ జోన్' పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మారుస్తున్నారని ఆరోపించారు. సుమారు 9,300 ఎకరాల భూములను మార్కెట్ విలువ కంటే అతి తక్కువకు, కేవలం ఎస్ఆర్ఓ రేటులో 30 శాతానికే రెగ్యులరైజ్ చేసి, సుమారు రూ. 5 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టే కుట్ర జరుగుతోందని పేర్కొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టడానికి, కనీసం స్మశాన వాటికలకు కూడా స్థలాలు లేవని చెబుతున్న ప్రభుత్వం, వేల కోట్ల విలువైన భూములను మాత్రం ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నదని మండిపడ్డారు.ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక వాడలను 8 క్లస్టర్లుగా విభజించి, పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో బృందాలు పర్యటించనున్నాయి. అక్కడ స్థానిక నాయకులను, ప్రజలను కలుపుకొని వాస్తవ మార్కెట్ విలువకు, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఉన్న భారీ వ్యత్యాసాన్ని ప్రజల ముందు ఉంచనున్నారు. వీటితో పాటు అక్కడి పారిశ్రామిక వాడల ద్వారా ప్రజా ఉపయోగ కార్యక్రమాలు ఏమేమి చేయవచ్చు, అక్కడి స్థానిక ప్రజల సుదీర్ఘ కాలం డిమాండ్లను ఆకాంక్షలను కూడా పార్టీ నేతలు తెలుసుకోనున్నారు. ఒకప్పుడు అక్కడ పారిశ్రామిక వాడల ఏర్పాటు కోసం ప్రజలు భూములు ఇచ్చిన తీరును ప్రభుత్వం కేటాయించిన తీరును వాటిని అత్యంత చవకగా పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వాలు కట్టబెట్టిన అంశాన్ని, వాటి ఉద్దేశాలను పార్టీ నేతల బృందాలు ప్రస్తావించనున్నాయి. డిసెంబర్ 3, 4 తేదీల్లో హిల్ట్ పాలసీ స్కామ్‌పై నిజనిర్ధారణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన ఎనిమిది బృందాలు ఆయా ప్రాంతాల్లో పర్యటించనున్నాయి. ఇందులో భాగంగా.. క్లస్టర్-1లో సిదిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు నేతృత్వంలో మాజీమంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మెదక్ ఎమ్మెల్యేల బృందం పాశమైలారం, పటాన్ చెరువు, రామచంద్రాపురం ప్రాంతాలను సందర్శించనున్నారు. క్లస్టర్-2లో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి నేతృత్వంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణీ దేవి, ఉప్పల్ నాయకులు కలిసి నాచారం, మల్లాపూర్, ఉప్పల్, చర్లపల్లి ప్రాంతాల్లో పర్యటిస్తారు. క్లస్టర్-3లో శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి నేతృత్వంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావుతో కూడిన బృందం మౌలాలి, కుషాయిగూడ పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తారు. క్లస్టర్-4లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానందతో కలిసి జీడిమెట్ల, కూకట్‌పల్లి ప్రాంతాల్లో పర్యటించనున్నారు.క్లస్టర్-5లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, ఎమ్మెల్సీ నవీన్ రావు సనత్ నగర్, బాలానగర్ ఏరియాలను పరిశీలిస్తారు.క్లస్టర్-6లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మేడ్చల్ ఇండస్ట్రియల్ పార్కుకు వెళ్తారు.క్లస్టర్-7లో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, స్వామి గౌడ్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, పటోళ్ల కార్తిక్ రెడ్డి.. కాటేదాన్, హయత్‌నగర్‌లో పర్యటిస్తారు. క్లస్టర్-8లో మాజీ మంత్రి మహమ్మద్ అలీ, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎండీ సలీం, చందులాల్‌తో కూడిన బృందం బారాదరి పారిశ్రామిక వాడను సందర్శించి వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తారు.

# ఖమ్మం జిల్లా అభివృద్ధి బాధ్యత నాది

మొదటిపేజీ తరువాయి..



దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడదాం. సర్పంచ్ ఎన్నికల్లో మంత్రులు, తుమ్మల, భట్టి, పొంగులేటితో కలిసి గ్రామాలను అభివృద్ధి పథం వైపు నడిపించే వారిని ఎన్నుకోండని సీఎం విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కు కంచు కోట అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మొత్తం కాంగ్రెస్ కు అండగా నిలబడిందన్నారు. 1969లో తెలంగాణ ఉద్యమానికి పునాదులు పడ్డవే పాల్వంచలోనేనని చెప్పారు. 60 ఏండ్లు ఉద్యమం నడవడానికి కారణం ఈ పాల్వంచనే అని చెప్పారు. కొత్తగూడెం థర్మల్ పవర్ ప్లాంట్ కోసం వేలాది ఎకరాలు భూమి ఇచ్చారని చెప్పారు. దేశంలో వ్యవసాయం అభివృద్ధికి కారణం కాంగ్రెస్ అన్నారు రేవంత్. నాగార్జున సాగర్,శ్రీశైలం, ఎస్సారెస్పీ ప్రాజెక్టులు నెహ్రూ కట్టినవేనని తెలిపారు. ఈ పదేళ్లలో ఖమ్మం జిల్లాలోని ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. కృష్ణా,గోదావరి జలాలతో ఖమ్మం జిల్లా తడవాలన్నారు. ఎడ్యుకేషన్ కు సంబంధించి ప్రతీ అవకాశాన్ని జిల్లాకు ఇస్తున్నామన్నారు. పదేండ్లు పాలించినోళ్లు అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత తనదన్నారు. సర్కార్ ఏ సంక్షేమ పథకం మొదలు పెట్టినా..ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభించామని.. సన్నబియ్యం,రేషన్ పంపిణీ ఈ జిల్లా నుంచే ప్రారంభించామన్నారు. మీ ఓటే ఆయుధంగా మారి ప్రజాపాలన అందిస్తుందన్నారు. మంచోడినే సర్పంచ్ గా ఎన్నుకోవాలని.. మందుకో..డబ్బుకో ఓటేస్తే ఊరు మునుగుతుందని సూచించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపిలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులకు భయపడేది లేదు

మొదటిపేజీ తరువాయి..

సీఎం మాట్లాడుతూ.. గాంధీని హత్య చేసిన పార్టీ బీజేపీ అని అన్నారు.. నేషనల్ హెరాల్డ్ కేసు పేరుతో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను వేధించడం మోదీ ప్రభుత్వ లక్ష్యపూర్వక చర్యే అని విమర్శించారు. ఓటు చోరీపై పార్లమెంట్‌లో చర్చ జరగకుండా విచ్చలవిడిగా కేసులు తెరపైకి తీసుకువచ్చారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ విలువలను కాపాడే బాధ్యత అందరిదినని, రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు మద్దతుగా నిలబడే తీర్మానం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నేషనల్ హెరాల్డ్ సిబ్బందికి వీరు ఆర్థిక సహాయం అందించారన్నారు. ప్రైవేట్ సంస్థల్లో పని చేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉండవని.. ఈ నేపథ్యంలో ఎప్పుడో మూతపడిన నేషనల్ హెరాల్డ్ సిబ్బందిని మంచి ఆలోచనతో వీరు ఆర్థికంగా ఆదుకున్నారని గుర్తు చేశారు. పత్రికను తిరిగి నడిపించాలనే ఉద్దేశ్యంతో బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా కొంత మంది కాంగ్రెస్ పార్టీ నేతలను తీసుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒక పత్రిక ఉండాలని నిర్ణయించి.. నేషనల్ హెరాల్డ్ పత్రిక పునరుద్ధరించే పక్రియను వారు చేపట్టారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. దేశం కోసం గాంధీ కుటుంబం త్యాగం చేసిందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. మంగళవారం హైదరాబాద్‌లో టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలో కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ఆయన సోదాహరణంగా వివరించారు. డిసెంబర్ 7వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్తామని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకెళ్తున్నామన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు ఒక్క ఎయిర్‌పోర్టు కూడా తేలేదంటూ బీఆర్ఎస్ పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 4 ఎయిర్‌పోర్టులు తెచ్చామని గుర్తు చేశారు. సంక్షోభంలో ఉన్న తెలంగాణను సంక్షేమం దిశగా తీసుకెళున్నామని వివరించారు. 2034 నాటికి తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీ రాష్ట్రంగా చేయడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. అందరి కృషితో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. కోటి మంది మహిళలకు చీరలు అందించడమే తమ లక్ష్యమన్నారు. చీరలు అందలేదంటూ ఫిర్యాదులు వస్తే అందుకు డీసీసీలదే బాధ్యత అంటూ సీఎం హెచ్చరించారు. డిసెంబర్ నెలాఖరులోగా మహిళలందరికీ చీరలు అందించాలని డీసీసీలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇక రాష్ట్ర పరిపాలన గురించి మాట్లాడుతూ.. సంక్షోభంలో ఉన్న తెలంగాణను సంక్షేమ దిశగా ముందుకు తీసుకెళ్తున్నాం. కొత్త సర్పంచులు ఎన్నికయ్యే సందర్భంలో జిల్లా అధ్యక్ష పదవులు రావడం మీకు గొప్ప అవకాశం. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్సులు వంటి సంక్షేమ పథకాలపై చర్చ పెట్టాలని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ.. కేసీఆర్ ఇచ్చిన చీరలు పనికిరావని ప్రజలు నిందించారు. కానీ, మనం నిజాయితీతో కోటి మందికి చీరలు ఇస్తున్నాం. ఏ ఆడబిడ్డ కూడా చీర దక్కకుండా ఉండకూడదని తెలిపారు. డిసెంబర్ నెలాఖరులోగా చీరలు అందజేయకపోతే అది జిల్లా కాంగ్రెస్ కమిటీల బాధ్యత అవుతుందని హెచ్చరించారు.

# చకచకా గ్లోబల్ సమ్మిట్ వేదిక

మొదటిపేజీ తరువాయి..

సూచించారు. పార్కింగ్, లాజిస్టిక్స్, హాస్పిటాలిటీ, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ సమ్మిట్ వేదిక వద్ద నుంచే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతోపాటు ఇతర విభాగాల ఉన్నతాధికారులతో మంత్రి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన దిశానిర్దేశర చేశారు. డిసెంబర్ 5వ తేదీ లోపు పనులన్నీ పూర్తి చేసి.. 6వ తేదీన డ్రై రన్ కండక్ట్ చేయాలని ఉన్నతాధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2047 ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ సమ్మిట్‌కు దేశ విదేశాల నుంచి భారీగా ప్రతినిధులు హైదరాబాద్ తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో ఎవరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా.. ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. అలాగే భద్రతను సైతం కట్టుదిట్టం చేస్తుంది. అందుకోసం డీజీపీ శివధర్ రెడ్డి పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే.

# పవన్ జీ.. క్షమాపణలు చెప్పండి

మొదటిపేజీ తరువాయి..

పలి కారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యల వల్ల తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తాము ఎంతో నష్టపోయామని ఈ సందర్భంగా మంత్రి కోమ టిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ ఆదాయాన్ని విశాఖపట్నం, కాకినాడ, తిరుపతికే వాడుకున్నారని వివరించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వల్ల నష్టపోయామని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నామని మంత్రి కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు. కోనసీమ ప్రాంతంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ నాయకుల దిష్టి వల్ల ఈ ప్రాంతంలోని కొబ్బరి మొక్కలు ఎండిపోయాయంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై తెలంగాణ నాయకులు తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. పవన్ కల్యాణ్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ తెలంగాణ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# డిమాండ్‌కనుగుణంగా విద్యుత్ సరఫరా

మొదటిపేజీ తరువాయి..

భవనాలపై సౌర విద్యుత్ ప్రాజెక్టులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల్లోనూ విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆర్టీసీకి త్వరలోనే వెయ్యి ఈవీ బస్సులు వస్తాయి. రాష్ట్రంలో 5వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సీఎం దిశానిర్దేశంచేశారు. సమీక్షలో విద్యుత్ వ్యవస్థపై గత ప్రభుత్వ విధానాలు ప్రస్తావనకు వచ్చాయి. అసమర్థ నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని గత పాలకులు అస్తవ్యస్థం చేశారని చంద్రబాబు విమర్శించారు. పీపీఏ రద్దుతో రూ.9వేల కోట్ల భారాన్ని వైకాపా ప్రభుత్వం ప్రజలపై మోపిందన్నారు. విద్యుత్ వినియోగించకుండానే ప్రజాధనాన్ని కంపెనీలకు చెల్లించిందని చెప్పారు. ప్రభుత్వ భవనాలపై విస్తృత స్థాయిలో సౌర విద్యుత్ ప్రాజెక్టులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. . ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల్లోనూ విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. గత అసమర్థ నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని అస్తవ్యస్థం చేశారు. పీపీఏ రద్దుతో రూ.9వేల కోట్ల భారాన్ని వైసీపీ ప్రభుత్వం ప్రజలపై మోపింది. విద్యుత్ వినియోగించకుం డానే ప్రజా ధనాన్ని కంపెనీలకు చెల్లించిందని విమర్శించారు.

# ఓటర్ల జాబితా సవరణపై చర్చకు అంగీకారం

మొదటిపేజీ తరువాయి..

దానిపై డిసెంబర్ 8 తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి చర్చ జరపాలని సమావేశం నిర్ణయించింది. అలాగే డిసెంబర్ 9 తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి ఎన్నికల సంస్కరణలపై చర్చ మొదలవుతుంది' అని కిరణ్ రిజిజు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. కాగా, అఖిలపక్ష సమావేశానంతరం మీడియాతో కాంగ్రెస్ విప్ కె.సురేష్ మాట్లాడుతూ, ఎస్ఆర్ఐ అంశంపై చర్చించాలని విపక్షాలు కోరాయని, ఎస్ఐఆర్‌ను కూడా జతచేసి ఎన్నికల సంస్కరణలపై విస్తృత చర్చకు సమావేశం నిర్ణయించిందని తెలిపారు. సభలో 10 గంటల చొప్పున రెండు డిబేట్లకు సమయం కేటాయించారని, అవసరమైతే సమయం మరింత పొడిగించే అవకాశం ఉంటుందని చెప్పారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

బుధవారం

03.12.2025


## ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో నాగిరెడ్డి పేట్ మండలం పెద్ద ఆత్మకూరు నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ప్రజల్లోనే కాకుండా, తమ సొంత నాయకుల్లో కూడా రోజు రోజుకు విశ్వాసం కోల్పోతూ బలహీనపడుతున్న బిఆర్ఎస్ పార్టీ.నాగిరెడ్డి పేట్ మండలం పెద్ద ఆత్మకూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ నుంచి కుంట అఖిల యుగంధర్ రెడ్డి గారు మరియు మహిళలు ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్యే మదన్ మోహన్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు తనను ఆకట్టుకున్నాయని, రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎంతో ప్రేరణనిచ్చాయని పేర్కొన్నారు.గత ప్రభుత్వ ఎమ్మెల్యేతో పోల్చితే, ప్రస్తుత ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ఎంతో విస్తృతంగా, ప్రజల జీవితాలను మార్చే విధంగా ఉన్నాయని ఆయన ప్రత్యేకంగా తెలిపారు. పేదలకు ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం, ఉచిత కరెంటు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయి అని అన్నారు. గతంతో పోల్చుకుంటే ఎన్నడూ లేని విధంగా పెద్ద ఆత్మకూరు గ్రామంలో అభివృద్ధికి నాంది పలికింది. ఎమ్మెల్యే మదన్ మోహన్ వచ్చిన తర్వాతే గ్రామం నిజమైన అభివృద్ధి దిశగా అడుగులు వేసింది అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు.



## పోలీస్ కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

### సీఐ దొరవారి రాజారెడ్డి ఎస్సై బోజ్జ మహేష్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

నిన్న రాత్రి సుమారు 21:40 గంటల సమయంలో, ఇనందర్ గల్లి, ఎల్లారెడ్డిలో నివసించే రేష్మ అనే మహిళ తన భర్త నజీమ్ తరచుగా మద్యం సేవించి వేధిస్తుండడంతో డయల్%-%100కు కాల్ చేసింది. సమాచారం అందుకున్న వెంటనే పెట్రోల్ కార్ సిబ్బందిలోని కానిస్టేబుల్ కే .సాయికిరణ్ ఘటనాస్థలానికి చేరుకొని పరిస్థితిని అర్థం చేసుకొని నజీమ్‌ను శాంతింపజేయడానికి ప్రయత్నించారు.అయితే, నజీమ్ ఆగ్రహంతో విధుల్లో ఉన్న కానిస్టేబుల్‌పై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా, ఇంట్లో ఉన్న కత్తితో దాడి చేయడానికి ప్రయత్నించాడు. వెంటనే అప్రమత్తమైన కానిస్టేబుల్ దాడి నుంచి తప్పించుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన ఎల్లారెడ్డి పోలీసులు నిందితుణ్ణి అదుపులోకి తీసుకుని, ఈరోజు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.విధుల్లో ఉన్న పోలీసులపై ఎవరైనా దురుసుగా ప్రవర్తించినా, లేదా దాడికి యత్నించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎల్లారెడ్డి పోలీసులు హెచ్చరించారు.



## వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా ఉత్తమ రక్తదాత పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ బాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్లో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ ఆధ్వర్యంలో వరల్డ్ ఎయిడ్స్ డే 2025 ను పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు కు ఉత్తమ రక్తదాత గా ప్రశంస పురస్కారాన్ని జిల్లా డిఎమ్ హెచ్ఓ విద్యారాన్ వల్కర్, నోడల్ ఆఫీసర్ ప్రొఫెసర్ శరత్ లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రశంస పురస్కార గ్రహీత డాక్టర్ బాలు మాట్లాడుతూ వ్యక్తిగతంగా 78 సార్లు రక్తదానం చేయడమే కాకుండా,2007వ సంవత్సరం నుండి ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరుగుతుందని, ఇప్పటివ రకు 25 వేల యూనిట్ల రక్తాన్ని సేకరిం చడం,350 కు పైగా రక్తదాన శిబిరాలను నిర్వహించడం జరిగిందని,2023 వ సంవత్సరం నుండి తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ ఐదు వేల యూనిట్ల రక్తాన్ని తక్కువ సమయంలో సేకరించి ప్రతిష్టాత్మకమైన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో గుర్తింపు దక్కించుకున్న సంస్థలుగా కామారెడ్డి రక్తదాతల సమూ హం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవి ఎఫ్) సంయుక్తంగా నిలిచాయని అన్నారు. రక్తదానానికి సహకరించుచున్న రక్తదాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్య క్రమంలో ఐసిటిసి కౌన్సిలర్ నాగ రాజు, డిఆర్పి సుధాకర్,వర్డ్ ఆర్గనైజేషన్, యస్ యస్ కె సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## కాంగ్రెస్ పార్టీలో జోరుగా చేరికలు


**బీజేపీ బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరికకండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం దేగావత్ తండా (ఉమ్మడి మానాల పరిధిలో) బీజేపీ బిఆర్ఎస్ పార్టీలకు చెందిన కుసునోత్ బీరయ్య,గుగులోత్ బాలు,బిక్యా,రాజు,లక్క,తిరుపతిభీమ,గజన్ లాల్ ప్రభాస్,పవన్ తిరుపతి,విజయ్ లతో పాటు సుమారు 30 మంది మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిదన్నారు ఉమ్మడి మానాల పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్‌కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారురాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం దేవుని తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ లకావత్ చాత్రులాల్ నాయకులు గుగులోత్ రమేష్, రూప్ సింగ్,నరేష్ లతో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిదన్నారు..దేవుని తండా పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు.







## పేదలకు అన్నదానంతో పాటు పండ్లు, స్వీట్ల పంపిణీ

**1685 రోజులుగా దాతల సహకారంతో పేదలకు ఆగని అన్నదాన సేవలుఅన్నిధానాలో కెల్ల అన్నదానం మిన్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1685 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున దాతలు అందించిన సహకారంతో లక్ష్మీగణపతి రాజన్న, భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కారర్యక్రమం పండ్లు మరియు స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా మనుమరాలి పుట్టిన రోజు సందర్భంగా బాయి కిషన్ శర్మ రాణి కూతురి పుట్టినరోజు సందర్భంగా బాయి అన్నపూర్ణ మిథున్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా తాండ్ర సందీప్ రావు, కుమారుని పుట్టినరోజు సందర్భంగా ముచ్చర్ల, హసన్ పర్తి , హనుమకొండ వాస్తవ్యులు చిర్ర రాజేందర్ గౌడ్ చిర్ర మానస గౌడ్, చిర్ర శ్రీరామ్ గౌడ్, కుమారుని పుట్టినరోజు సందర్భంగా వరంగల్ వాస్తవ్యులు రామ వెంకటేశ్వర్లు సుమ కూతురు అల్లుడి పెళ్లిరోజు సందర్భంగా బోనాల కనకరాజు పద్మ లిశాశ్వత దాతలు డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు ప్రతాప స్వప్న సంపత్ నగుబోతు రవీందర్ జ్యోతి గణాచారి మఠం శైలజ సాంబశివు దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష సాయికృష్ణ ఉన్నారని మీయొక్క పుట్టినరోజు, పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్క పూటైనా భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను కు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి రవీందర్, గొంగళ్ల రవికుమార్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, ప్రతాప నటరాజు, నంది సాయికుమార్ సగ్గు రాహుల్, పసుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు







## సర్పంచ్ బరిలో తెలంగాణ ఉద్యమ కెరటం

**కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సంతోష్ కుమార్‌వెల్లుట్లలో భారీ జనస్పందన మధ్య నామినేషన్**

**సంతోష్ కుమార్ ఎంట్రీతో ఎన్నికల వేడి**

**పెరుగుదలయువతమహిళల మద్దతు సంతోష్‌కు బలం**

**సేవాభావమే ప్రజల విశ్వాసానికి కారణం**

**ఎల్లారెడ్డి:**

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, శుభారంభానికి సూచికగా కొబ్బరికాయ కొట్టి నామినేషన్‌కు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జక్కుల సంతోష్ కుమార్ తో వెల్లుట్ల గ్రామం మంగళవారం సందడిగా మారింది. తెలంగాణ ఉద్యమ జ్వాలలు మోసుకొచ్చిన యువ నాయకుడు, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సర్పంచ్ బరిలో నిలుస్తుండటంతో గ్రామంలో రాజకీయ వేడి క్రమంగా పెరుగుతోంది. గ్రామ పెద్దలు, ఆశావహులు, యువత, మహిళలు భారీగా తరలి వచ్చి ఆయన నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో వెల్లుట్లలో ఉత్సవ వాతావరణం నెలకొంది. విద్యార్థి దశ నుంచే విద్యార్థి సంఘం నాయకుడిగా, విద్యార్థుల హక్కులపై బాధ్యత చూపిన సంతోష్ కుమార్, ఎల్లారెడ్డి పరిసర ప్రాంతాల్లో ప్రజా సమస్యలపై ఎప్పుడూ ముందుండి పోరాడే నాయకుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. సామాన్య మధ్యతరగతి కుటుంబంలో పుట్టి, ప్రధానోపాధ్యాయుడైన తండ్రి ఆచార్యత్వం, సేవాభావం వారసత్వంగా రాగా. 'పదవి కంటే బాధ్యత గొప్పది' అనే ధృక్పథంతో ప్రజా సేవలో నడుస్తున్న నాయకుడు ఆయన. తెలంగాణ ఉద్యమ రోజుల్లో గ్రామాల నుంచి వచ్చిన విద్యార్థుల కష్టాలు, ప్రజల ఆశలు ఆయనను ఉద్యమానికి దగ్గర చేశాయి. ఆ రోజుల్లో చేసిన సేవే నేడు ప్రజల విశ్వాసానికి కారణమైంది. గ్రామాభివృద్ధికి కట్టుబా టుతో, పారదర్శక పాలనా పద్ధతులపై నమ్మకంతో మార్పు తీసుకురాగల నేతగా సంతోష్ కుమార్ ఎదుగుతున్నారు. నామినేషన్ అనంతరం సంతోష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ:వెల్లుట్ల అభివృద్ధి నా లక్ష్యం, ప్రజలు ఆశించే మార్పు కోసం, వారి ప్రతి సమస్య పరిష్కారానికి నేను సిద్ధంగా ఉన్నాను. కాంగ్రెస్ పార్టీ తరఫున బలపరిచి, నాకు అవకాశం ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ కు, అలాగే పార్టీ అధిష్టానానికి హృదయపూర్వక కృతజ్ఞతలు. మా గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడానికి నా వంతు కృషి చేస్తాను అని అన్నారు. స్థానికుల అభిప్రాయం ప్రకారం చేతులు కలిపే ముందు హృదయం కలిపే నాయకుడు' గా సంతోష్ కుమార్ కు గ్రామంలో ప్రత్యేక గుర్తింపు లభించింది. గ్రామ ప్రజల మద్దతు, యువతలో ఉత్సాహం, మహిళల ఆశీర్వాదాలు ఈ ఎన్నికల్లో ఆయనకు బలమైన వెన్నుదన్నుగా నిలుస్తున్నాయి.





నీలగిరివార్త
సంపాదకీయం

# పార్లమెంటులో విపక్షం రచ్చ రాజకీయం

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఊహించినట్లుగానే వాయిదాలతో మొదలయ్యాయి గతానికి భిన్నాంగా సమావేశాలు ప్రారంభం కాలేదు. గతంలోనూ ఇలాగే వాయిదాల మీద వాయిదాలు పడుతూ..మధ్యమధ్యలో ప్రభుత్వం తనకు కావాల్సిన ఎజెండాను పూర్తి కానిచ్చుకుని, నిరవధికంగా వాయిదా వేస్తూ వస్తోంది. ఇదే తంతు గత కొన్నేళ్లుగా చూస్తున్నాం. గొడవ చేయడం, తాము పట్టిన అంశంపైనే చర్చించాలని విపక్షం పట్టుబట్టడం..ప్రభుత్వం ససేమిరా అనడం..వాయిదా పడడం కూడా గత సమావేశాల్లో చూశాం. ఇప్పుడు కూడా అందుకు భిన్నంగా ఏమీ జరగడం లేదు. విపక్షాలు ఇదే పెద్ద విజయంగా భావిస్తున్నాయి. కోరుకున్న అంశంపై ఎలా చర్చించాలో తెలియని వారంతా పార్లమెంటులో ఎంపిలుగా ఉన్నారు. ఏ రూల్ కింద కోరితే చర్చకు వస్తుందో అందరికీ తెలుసు. కానీ రూల్ బ్రేక్ చేసి, పట్టుబట్టి చర్చించాలని కోరుకోవడం దుర్మార్గం. పార్లమెంటులో ప్రజల సమస్యలపై చర్చించడం ద్వారా ప్రతిపక్షం ప్రధాన బాధ్యతను తీసుకోవాలి. కానీ గత దశాబ్దకాలంగా అలాంటి సంప్రదాయం తుంగలో తొక్కారు. గొడవ చేయడం విపక్షం వంతయితే..వాయిదా వేయడం ప్రభుత్వం విధానంగా మారింది. ఈ క్రమంలో సోమవారం ప్రారంభమైన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు తొలిరోజే వాయిదాతో మొదలయ్యాయి. పార్లమెంటు కార్యకలాపాలను శాంతియుతంగా ముందుకు తీసుకెళ్లకుండా మొండిగా వ్యవహరించడంలో ఇరుపక్షాలు తమవంతు పాత్రను సమర్థంగా నిర్వహించాయి. ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ పక్రియపై అత్యవసర చర్చ జరపాలని, ప్రతిపక్షాలు డిమాండ్ చేయడం, దానిని తిరస్కరించడం ద్వారా విలువైన పార్లమెంట్ సమయం తొలిరోజు, మలిరోజు ఢిల్లీ కాలుష్యంలో కలిసి పోయాయి. సర్ ద్వారా నకిలీ, చనిపోయిన వారి ఓట్లను తొలగిస్తే విపక్షాలకు అభ్యంతరం ఎందుకన్నది మొదట చర్చించాలి. దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన వారు ఇక్కడ ఓటు ఎలా పొందారన్నది రెండో ప్రశ్న. ఈ రెండింటికీ విపక్షాల వద్ద సమాధానం లేదు. ఒక రాజ్యంగా సంస్థ ఎన్నికల సంఘం చేపట్టిన ప్రక్రియను అడ్డుకోవడం రాజ్యాంగాన్ని వ్యతిరేకించడమే అవుతుంది. రాజ్యాంగ బుక్‌ను పట్టుకుని ఊరేగుతున్న రాహుల్, ఆయన అనుచరగణానికి ఇది కూడా తెలియకపోవడం మూర్ఖత్వంగానే చూడాలి. రాజ్యాంగ ప్రసాదించిన హక్కుల గురించి మాట్లాడుతున్న రాహుల్ పరివారం దీనిని ఎందుకు వ్యతిరేకిస్తున్నారో చెప్పాలి. రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘాన్ని తక్కువ చేసి మాట్లాడడం, వారు చేసే ప్రక్రియలను అడ్డుకోవడం రాజ్యాంగ రక్షణ అవుతుందా అన్నది రాహుల్ చెప్పాలి. ఓట్ల తొలగింపు ప్రక్రియలో ఎవరి ఓటయినా గల్లంతయితే నిలదీయా లి. ఇప్పటికే సుప్రీం గడప దొక్కిన రాహుల్ ఒక్క ఓటుపైనా అఫిడవిట్ దాఖలు చేసి ఆధారాలు చూపలేక పోయారు. బీహార్‌లో ఓటమి అన్నది రాహుల్ స్వయంకృతం తప్ప మరోటి కాదు. ఇవన్నీ కూడా తెలిసి చేస్తున్నవే తప్ప మరోటి కాదు. ఇందులో ప్రజలపై వారికి ఎలాంటి ప్రేమా లేదు. కేవలం అధికార దాహంతో చేస్తున్నవే. అలా కానట్లయితే పార్టమెంటులో చర్చకు నోటీస్ ఇచ్చి, తగిన సమయంలో చర్చించవచ్చు. కానీ అలా చేయడం లేదంటే..రచ్చ చేయడం వారి లక్ష్యంగా కనిపిస్తోంది. ఇటీవల చనిపోయిన వారి ఆధార్ నంబర్లు దాదాపు 2కోట్లను ఉడాయ్ రద్దు చేసింది. అంటే అది తప్పుచేసినట్లుగా భావించాలా? చనిపోయిన వారి ఓట్లు, ఊరుమారిన వారి ఓట్లు, అక్రమంగా దేశంలో ఓటర్లుగా నమోదైన విదేశీయుల ఓట్లను అలాగే ఉంచుమంటారా అన్నది రాహుల చెప్పాలి. నిజానికి అధికారంలోకి రావడమే లక్ష్యంగా రాహుల్ చేస్తున్న యాగీలో భాగమే ఈ ఓటు రచ్చ. ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలను పక్కన పెట్టి తొలిరోజే పార్లమెంటరీ సాంప్రదాయాలను ప్రతిపక్షాలు తుంగలో తొక్కాయి. ఫలితంగా లోక్‌సభ వరుసగా రెండ్రోజులు పూర్తిగా స్తంభించిపోయింది. రాజ్యసభలో ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. ఇది ఇలాగే కొనసాగుతుంది తప్ప కొత్తగా వీరినుంచి ఆశించడానికి ఏమీ ఉండదు. ఎందుకంటే..ఎస్ఐఆర్‌పై పార్లమెంటు దద్దరిల్లింది. ప్రతిపక్షాల ఆందోళనతో లోక్‌సభలో వాయిదాల పర్వం నడిచింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీసాం..అని చెప్పుకోవడానికి తప్ప మరోటి కాదు. అందుకే తొలిరోజే.. ఎస్ఐఆర్‌పై చర్చించాలని పట్టుపడుతూ ప్రతిపక్ష సభ్యులు సభా వేదిక వద్దకు దూసుకెళ్లారు. ఇలా వారు అధికారంలో ఉ న్నప్పుడు బిజెపి కూడా చేసిన తతంగమే. ఇది కూడా తమ పోరాటంగా వారు భావిస్తున్నారు. పార్లమెంటు ను స్తంభింప చేయడం అన్నది ఓ విజయంగా భావిస్తున్నారు. సర్‌పై ఎలాగూ ప్రభుత్వం వెంటనే చర్చకు అనుమతించదు. ఎందుకంటే వాయిదా తీర్మానం అన్నది కొంపలు మునిగే సమయంలో మాత్రమే అనుమతిస్తారు. అందుకే విపక్షాలు ఇచ్చిన తీరర్మానాన్ని స్పీకర్ ఓంబిర్లా తిరస్కరించడంతో వేదిక వద్దనే ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ఎస్ఐఆర్ ను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయొద్దంటూ నినదించారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలపై స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ అన్ని అంశాలపై చర్చకు సిద్ధమే నని స్పష్టం చేశారు. ప్రజలు మిమ్మల్ని పార్లమెంట్‌కు పంపింది. నినాదాలు, ఆందోళనలు చేయడానికి కాదని స్పష్టం చేశారు.. ఇలా రెండోరోజూ ఇదే సీన్ రిపీట్ అయ్యింది. గతంలో ఆదానీ విసయంలో కూడా ఇలాగే చేశారు. పార్లమెంట్‌ను స్తంభింప చేయడం విజయమనుకుంటే ప్రజలకు జవాబు చెప్పాలి. పార్లమెంట్ అన్నది ప్రజల సొత్తు. కవలం 20,30 మంది ఎంపిలది కాదని గుర్తించాలి. ప్రతిపక్షాలు ఎస్ఐఆర్ అంశంపై అత్యవసర చర్చకు డిమాండ్ చేశాయి. ప్రతిపక్షాల డిమాండ్‌ను పరిశీలిస్తున్నామని, అత్యవసర చర్చ సాధ్యం కాదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చెప్పారు. అయినా ఆందోళన చేస్తున్నారంటే రాజకీయం తప్ప మరోటి కాదు. ఇలాంటి విపక్షాల వల్లనే పార్లమెంటులో ఏ సమస్యా చర్చకు రావడం లేదు. ప్రభుత్వం కూడా ఇదే కోరుకుంటోంది. చర్చలు జరిగితే వారి వ్యవహారం కూడా బయట పడుతుంది.

# భాషా శాస్త్రవేత ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి సాహిత్య సేవ

ప్రకాశం నుంచి ఫిలడెల్ఫియా వరకు ప్రస్థానం ఇరవయ్యవ శతాబ్దపు భాషాశాస్త్ర కోవిదులలో ఎన్నదగ్గ వ్యక్తి.భాషా శాస్త్రాన్ని సమగ్రంగా అధ్యయనం చేసి, అధ్యాపనం చేయగల సత్తా నిరూపించుకున్న పండితుడు భద్రిరాజు కృష్ణమూర్తి.ద్రావిడ భాషాశాస్త్రవిజ్ఞానిగా ఈయన ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాడు.గత శతాబ్దంలో ఆధునిక శాస్త్ర పద్ధతులలో ద్రావిడభాషా పరిశోధనను జరిపి ద్రావిడభాషాధ్యయన రంగానికి శాస్త్రీయతను కూర్చి స్థిరమైన పునాది ఏర్పరచిన వారిలో ముఖ్యులు.ఈయన 2003లో రచించిన ద్రవిడియన్ లాంగ్వేజెస్ పుస్తకం గత రెండు శతాబ్దాల్లో ద్రావిడ భాషాధ్యనంలో సాధించిన అభివృద్ధిని సాధికారకంగా చర్చించి నేటి తరం ద్రావిడ భాషా శాస్త్రజ్ఞుల పాలిటి ప్రమాణ గ్రంథంగా నిలిచిందని చెప్పవచ్చు. ద్రావిడ భాషా తత్వాన్ని గురించి,తెలుగు ధాతువుల ప్రాతిపదిక స్వరూప స్వభావాల గురించి,తెలుగు భాష నవీకరణ గురించి ఎన్నెన్నో పరిశోధనా గ్రంథాలు, వ్యాసాలు రచించాడు.నేటి భారతీయ భాషాశాస్త్రవేత్తల్లో,మౌలిక భాషా పరిశోధకుల్లో,ఆధునిక నిఘంటు నిర్మాతల్లో అగ్రగణ్యులయి ప్రపంచప్రఖ్యాతి పొందిన ఒకే ఒక్కరు భద్రిరాజు కృష్ణమూర్తిగారు.గిడుగు గురజాడల వారసులుగా వ్యావహారిక భాషోద్యమ లక్ష్యాన్ని,సర్వోన్నత విద్యాస్థాయివరకు విస్తరింపజేసి కృతకృత్యులయి తెలుగు భాష సమగ్రాభివృద్ధికి బహు విధాలుగా కృషి చేసారు. తెలుగు మధ్య ద్రావిడ కుటుంబ భాష అని నిరూపించిన భద్రిరాజు.భాషాశాస్త్ర పరిశోధనల్లో మకుటం లేని మహారాజు.తెలుగులో వృత్తి మాండలికాలే తప్ప కుల మాండలికాలు లేవని రుజువుచేసిన ఘనతా ఆయనదే.వ్యవసాయ,చేనేత వృత్తి మాండలిక పదకోశాలూ భద్రిరాజు సంపాదకత్వంలోనే రూపుదిద్దుకున్నాయి.

### బాల్యం ఉద్యోగం

కృష్ణమూర్తిగారు 1928 జూన్ 19వ తేదీన ఒంగోలులో జన్మించారు.తల్లి భారతమ్మ,తండ్రి సుబ్రహ్మణ్యం,భార్య శ్యామల. భద్రిరాజు గారు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో, తెలుగులో బి.ఏ.(ఆనర్స్) తో పట్టభద్రులై అక్కడే అధ్యాపకులుగా నియుక్తులయ్యారు.ఆ తరువాత అమెరికా వెళ్ళి యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియాలో భాషాశాస్త్రంలో స్నాతకోత్తర స్థాయి పట్టా పొంది (1955), తెలుగు క్రియా ప్రాతిపదికల మీద పరిశోధన చేసి పిహెచ్.డి. డిగ్రీ అందుకున్నారు (1957). తిరిగి వచ్చిన తరువాత శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో రీడర్‌గా పని చేసిన మీదట ఉస్మానియా విశ్వవిద్యాలయంలో భాషాశాస్త్ర స్థాపకాచార్యులుగా ప్రవేశించారు (1962).ఆనాడే వారు దానికి గట్టి పునాది వేసి ఉన్నత భాషా శాస్త్ర అధ్యయన కేంద్రంగా అభివృద్ధి చేశారు. ఫేకల్టి ఆఫ్ ఆర్ట్స్ డీన్‌గా (1973-76), యూనివెర్సిటీ సిండికేట్ సభ్యులుగా (1971-75), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసర్చ్ దక్షిణప్రాంతీయ కేంద్ర గౌరవ సంచాలకులుగా (1978-1982) వారు వివిధ పదవులను సమర్థంగా నిర్వహించారు.హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలరుగా ఏడేళ్ళు పని చేసి (1986-93) దాని సర్వతోముఖాభివృద్ధికి పాటుపడ్డారు.అటు మీదట అదే విశ్వవిద్యాలయంలో ఆరేళ్ళ పాటు గౌరవాచార్యులుగా ఉన్నారు.

### ఇతర దేశాలు ఆహ్వానాలు

అనేక విదేశీయ విద్యాలయాలు,అమెరికా, జపాన్,జర్మనీ,రష్యా వంటి దేశాల్లోని సంస్థలూ భద్రిరాజు వారిని ఆచార్య పదవితో ఆహ్వానించాయి.వాటిలో స్టాన్‌ఫర్డ్‌లోని సెంటర్ ఫర్ అడ్వాన్స్ స్టడీ ఇన్ ద బిహేవియరల్ సైన్సెస్, ప్రిన్స్టన్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఫర్ అడ్వాన్స్ స్టడీ, జర్మనీలోని (లీప్‌జిగ్) మాక్స్ ప్లాంక్ ఇన్స్టిట్యూట్ ఇన్ ఇవల్యూషనరీ ఆంత్రొపాలజీ ప్రత్యేకంగా చెప్పుకోవలసినవి. వీటికి తోడు కృష్ణమూర్తిగారి విశిష్టతను సూచించే విధంగా అనేక పదవీ గౌరవాలు వారికి దక్కాయి.లింగ్విస్టిక్ సొసైటీ ఆఫ్ ఇండియాకు,ద్రవిడియన్ లింగ్విస్టిక్స్ అసోసియేషన్‌కు అధ్యక్ష పదవులు,లింగ్విస్టిక్ సొసైటీ ఆఫ్ అమెరికా వరిష్ఠ గౌరవ సభ్యత్వం,డిల్లీలోని సాహిత్య అకాడమి కార్యనిర్వాహక వర్గ సభ్యత్వం, తరువాత సదస్యత (ఫెల్లోషిప్) మాత్రమే కాక యునైటెడ్ కిండంలోని రాయల్ సొసైటీ ఆఫ్ ఎడింబర్ వరిష్ఠ విశిష్ట సభ్యత్వం కూడా ఈ సందర్భంలో చెప్పుకోదగ్గది. 2004లో మొత్తం భారతీయుల్లో ఈ గౌరవాన్ని పొందినవారు భద్రిరాజు కృష్ణమూర్తిగారొక్కరే.సాధారణంగా అమెరికాలో పీహెచ్‌డీకి నాలుగేళ్లు పడుతుంది. కృష్ణమూర్తి మాత్రం రెండేళ్లలోనే పరిశోధన పూర్తిచేశారు. 1957లో డాక్టరేటు పట్టా అందుకున్నారు.ఈ సిద్ధాంత పత్రంలోనే తెలుగు మధ్య ద్రావిడ భాష అని శాస్త్రీయంగా రుజువు చేశారు.

### గౌరవాలు

కొత్త డిల్లీలోని ఇండియన్ కౌన్సిల్ ఫర్ సోషల్ సైన్స్ రిసర్చ్‌లో తెలుగు అకాడమి (హైదరాబాదు),సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లిష్ అండ్ ఫారన్ లాంగ్వేజస్ (హైదరాబాదు) వంటి సంస్థల పాలక మండళ్ళలో అమెరికన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ స్టడీస్ (కొత్త డిల్లీ) తాలూకు ఇండియన్ అడ్వైజరీ కమిటీలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (హైదరాబాదు) భారత ప్రభుత్వపు ప్రణాళికా సంఘంలోని వర్కింగ్ గ్రూప్ ఆఫ్ లాంగ్వేజస్ లోను వీరు సభ్యులు.తెలుగు ధ్వనుల ఉచ్చారణ గురించి ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్ స్ట్యూట్‌లో వీరు చేసిన కృషి విశిష్టమయినది.భారత కేంద్ర సాహిత్య అకాడెమీ నిర్వాహక సభ్యుడుగా కూడా కొంతకాలం పనిచేసాడు.దేశవిదేశాల్లోని అనేక ఉన్నత విద్వత్ సంస్థల నుండి ఇంత గుర్తింపూ ఇన్ని గౌరవాలూ పొందిన వారు కోట్ల మందికి ఒక్కరుండటం అరుదు! అంతటి మాన్యత నందిన కృష్ణమూర్తిగారి మహత్తర కృషి వారు రచించిన వివిధ గ్రంథాల్లో పరిశోధనా వ్యాసాల్లో ప్రస్ఫుటమవుతుంది.

### ఆరు దశాబ్దాల కృషి

భద్రిరాజు కృష్ణమూర్తిగారు దాదాపు ఆరు దశాబ్దాల నుంచి నిర్విరామంగా చేస్తూ వచ్చిన అసదృశమయిన కృషిలో వారి ఘనతను నిరూపించే విశిష్టతలు అనేకం దీపిస్తాయి. భారతదేశం మొత్తం మీద తొలిసారిగా విదేశాల్లో భాషాశాస్త్రాధ్యనం చేసి పరిశోధన కావించారు భద్రిరాజు కృష్ణమూర్తి. భాషాశాస్త్ర సిద్ధాంతాల అనువర్తనం గాని,వివిధ కోణాల్లో భాషాధ్యయనం గాని, భారతీయ భాషల్లో మరో భాషలోనూ జరగనంత కృషి తెలుగు జరగడానికి ప్రధాన కారకులు వీరే.దక్షిణాసియా భాషల్లో ఆధునిక భాషా శాస్త్ర పద్ధతిలో వృత్తిపదకోశాల నిర్మాణం తొలిసారిగా తెలుగులోనే జరగడానికి కారకులు వీరు.తెలుగులోని ఆధునిక భాషా మండలాలను వర్గమాండలికాల స్వరూపాన్ని తొలిసారి శాస్త్రీయంగా నిరూపించినవారూ ప్రమాణ భాషా లక్షణాలనూ ప్రయోజనాలనూ నిర్దిష్టంగా నిర్వచించి స్పష్టపరిచిన వారు కృష్ణమూర్తిగారు.అన్ని స్థాయిల పాఠ్య పుస్తకాల్లోను వాడుక భాషను ప్రవేశపెట్టడానికి జరిగిన ప్రయత్నంలో సఫలత సాధించి సత్ఫలితాలు చూపించారు. విదేశీయులకు వివిధ భాషీయులకు ఇంగ్లీష్ ద్వారా తెలుగు బోధించడానికి సాధన సామగ్రిని తయారు చేశారు. తెలుగు,ఇంగ్లీష్ నిఘంటు నిర్మాణానికి పూనుకున్నారు. తెలుగు అకాడమి చేపట్టిన సామాజిక భాషా పరిశీలన పథకానికి స్వరూప స్వభావాలను,విధివిధానాలు నిర్ణయించారు.ఆధునికమైన తెలుగు భాషకు ఇంగ్లీషులో (గ్విన్ గారితో కలిసి) వ్యాకరణ గ్రంథం రచించారు.

భాషాయోజనావశ్యకతను, భాషాభివృద్ధి వ్యూహాలను విపులంగా చర్చించారు. తెలుగులోనూ ఇతర భారతీయ భాషల్లోను ప్రతికా భాషలో కనిపించే నూతన పద కల్పన విధానాలను పరిశీలించడానికి వీరు దేశంలో ప్రప్రథమంగా ఒక జాతీయ సదస్సు నిర్వహించి దాని ఫలితాలను పుస్తకరూపంలో ప్రచురించారు.దీని ప్రేరణవల్ల పత్రికాభాష ఒక ప్రత్యేక పరిశోధన రంగంగా దేశంలో విస్తరించింది.చదువురాని వయోజనులకు తెలుగు నేర్పడానికి తగిన పుస్తకాలను శాస్త్రీయంగా తయారు చేశారు.

### మాండలికాల సేకరణ

అమెరికా నుంచి వచ్చాక, భాషాశాస్త్రంలో భద్రిరాజు పాండిత్యానికి గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సభ్యత్వం లభించింది. సమకాలీన భాష మీద పరిశోధనలు చేయించటం, వాటి ఆధారంగా సమగ్ర తెలుగు కోశాన్ని నిర్మించటం లక్ష్యంగా వృత్తి పదకోశాల నిర్మాణానికి ఒక ప్రణాళిక తయారు చేయమని అకాడమీ ఆయనకు సూచించింది. దాంతో తెలుగునాట వాడుకలో ఉన్న వ్యవసాయ వృత్తి పదకోశం రూపకల్పనకు పూనుకున్నారు.ఈ కృషిలో చేకూరి రామారావు,లింగుట్ల కోనేటప్ప,తూమాటి దొణప్పల సహకారం తీసుకున్నారు. నాలుగేళ్లలో వ్యవసాయ వృత్తిపదకోశం పూర్తయింది. 600 పుటల ఈ గ్రంథం ఓ అపూర్వమైన ప్రయత్నమని అప్పట్లో ప్రశంసలు వచ్చాయి. అకాడమీ సభ్యుడుగా ఉన్నప్పుడే,అబ్బూరి రామకృష్ణారావు,దివాకర్ల వేంకటావధానితో కలిసి తిక్కన పదప్రయోగ కోశ రూపకల్పనలో పాలుపంచుకున్నారు కృష్ణమూర్తి.ఈ ప్రయత్నంలోనే తెలుగులో కుల మాండలికాలు లేవు, వృత్తి మాండలికాలు ఉన్నాయని నిరూపించారు. ఇదే సమయంలో కొండదొరల భాష మీద పరిశోధన చేసి, "కొండ ఆర్ కుబి ఎ ద్రవిడియన్ లాంగ్వేజ్" ను ప్రచురించారు.


### రచనలు...

భద్రిరాజు వారు తెలుగులోను, ఇంగ్లిషులోను ప్రచురించినవి 25 గ్రంథాలూ నూటికి పైగా పరిశోధన వ్యాసాలు ఉన్నాయి.కృష్ణమూర్తిగారు తెలుగులో ప్రచురించిన పలు గ్రంథాల్లో సంపాదకత్వం వహించారు.వివిధ పత్రికలకు ఆంగ్లం,తెలుగు భాషల్లో వ్యాసాలు కూడా రాశారు.

26 ద్రావిడ భాషల విజ్ఞాన సర్వస్వం.ఇక "భాష, సమాజం,సంస్కృతి" ఏమో భాషపట్ల కనీస అవగాహన ఉన్నవాళ్లకైనా భాషాశాస్త్రం గురించి అర్థమయ్యేలా రాసిన పుస్తకం.

### భాషాశాస్త్రానికి చిరునామా

పద్యంతో సాహితీ ప్రస్థానం ప్రారంభించిన భద్రిరాజు కృష్ణమూర్తి పేరు భాషాశాస్త్రానికి చిరునామాగా నిలిచిపోయింది.అమెరికా, ఇంగ్లాండు,రష్యా,ఆస్ట్రేలియా, జపాన్ దేశాల్లో



ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి

వివిధ భాషాశాస్త్ర సదస్సుల్లో పాల్గొన్న ఆయన తెలుగుభాషను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లారు. "కంటికి కనురెప్ప ఎలాగో మనిషికి భాష అలాంటిది.మనో నేత్రానికి బయటి ప్రపంచాన్ని చూపించేదీ,బయటిప్రపంచానికి మనో నేత్రాన్ని దర్శింపజేసేదీ భాషే" అని మనిషి జీవితంలో భాష పాత్రను ఘంటాపథంగా చాటిన భద్రిరాజు కృష్ణమూర్తి జీవితం ఆదర్శప్రాయం.

### శిష్యవర్గం పరంపర

భద్రిరాజు వద్ద ఆధునిక భాషాశాస్త్ర పద్ధతులలో శిక్షణ పొందిన వారిలో ప్రముఖులు కొందరు.చేకూరి రామారావుబూదరాజు రాధాకృష్ణ,పి.ఎస్.సుబ్రమణ్యంతూమాటి దొణప్ప,ఎన్.కృష్ణకుమారి,

కె.కె.రంగనాథాచార్యులు,జి.ఉమామహేశ్వ రరావు మొదలైనవారు.భాషాశాస్త్ర రంగంలో అంతర్జాతీయ స్థాయికి ఎదిగి సమున్నతమైన స్థాయిని అందుకున్న కృష్ణమూర్తి తన 84వ ఏట,2012 ఆగస్టు 11న మరణించారు.భాషాపరంగా బహుముఖమైన కృషి ఒక్క చేతిమీద జరిపి పట్టువదలని విక్రమార్కులు అనిపించుకున్నారు.తెలుగు వ్యాకరణం,మాండలిక భాషలు,నిఘంటు నిర్మాణం, అక్షరాస్యతా వ్యాపనం,ద్రావిడ భాషల తులనాత్మక అధ్యయనం వంటి విషయాల్లో కృష్ణమూర్తిగారిది

### మార్గదర్శకమైన కృషి.

జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో సమకాలీన ప్రముఖ భాషావేత్తల మన్ననలందుకున్న భద్రిరాజువారు "కృష్ణమూర్తి భారతస్య సుమహత్ గర్వకారణం" అన్న ప్రశంసకు అన్ని విధాలా అర్హులు. "ఒక్క సిరా చుక్కలక్ష మెదళ్ళకు కదలిక" అన్న కాళోజి మాటలను గుర్తుచేసుకుంటే భాషకున్న శక్తి సామర్థ్యాలు ఏపాటివో తెలుస్తాయి.మహాత్ముల భాష ప్రపంచానికి కొత్త దారులు తెరిస్తే, మతోన్మాదులు,మహా నియంతల భాష ప్రపంచ యుద్ధాలను సృష్టించింది. అందుకే వేల అ%శీ%శాలుగా విస్తరిస్తున్న జ్ఞానానికి నేటికీ శక్తివంతమైన వాహకంగా భాష నిలిచి వుంది.సమాజంపై భాష, భాషపై సమాజ ప్రభావాలు పడుగుపేకల్లా కలసిపోయాయి.సగటు మనిషి జ్ఞానాభివృద్ధి ఆధునిక సమాజ లక్ష్యం.ఆ లక్ష్యానికి చేరువ కావడానికి భాషను స్థానిక అవసరాలకు అనుగుణంగా మార్చుకోవాలి,మలుచుకోవాలి.ఈ ఉద్దేశ్యంతోనే భద్రిరాజు కృష్ణమూర్తిగారు తన పరిశోధనను సాగించారు. నిరంతర అధ్యయనంతో తరువాతి తరంభాషా శాస్త్రజ్ఞులకు మార్గదర్శకులైనారు భద్రిరాజు కృష్ణమూర్తిగారు.అందువల్లనే భారతదేశంలో ఆధునిక భాషాశాస్త్ర భాస్కరునిగా వారిని పేర్కొనడంలో అతిశయోక్తి లేదు.

డా.ఓర్సు రాయలింగు
9849446027

# సుందరయ్య రాజీనామా ఎందుకు
## -రణదీవేతో వచ్చిన గొడవేంటి

పుచ్చలపల్లి సుందరయ్య.. పరిచయం అక్కర్లేని పేరు. పొగడ్తలకీ, భుజకీర్తులకీ పొంగిపోని మనీషి. తిండీ తిప్పలకు కటకటలాడే కూలీనాలీకి గొంతుక. అలో రామచంద్రా అంటూ అల్లాడే బడుగు బలహీనవర్గాలకు అండాదండ. ఎర్రజెండా అంటే పీక్కోసుకునే వారి ముద్దుబిడ్డ. అందరూ పిలుచుకునే పేరు సుందరయ్య. పార్టీ వర్గాలకు పీఎస్. మార్క్సిజం పొడగిట్టని వాళ్లకు కమ్యూనిస్టు గాంధీ. పుట్టింది- ప్రపంచవ్యాప్తంగా ఎర్రజెండా ఎగిసిపడే మేడే నాడు. 72 ఏళ్ల బతుకులో- తెలివిడి వచ్చిందగ్గర్నుంచీ తన కోసం కాకుండా పరుల కోసం- అర్థశతాబ్దానికిపైగా పరితపించి 1985 మే 19న ఎర్రజెండాను చుట్టుకుని అరమరికలు లేని అధోజగత్ ను దేవులాడుకుంటూ వెళ్లిపోయారు. అనేకానేక చారిత్రక సంఘటనల రూపశిల్పి. సమాజ మూల మలుపులకు ప్రత్యక్ష సాక్షి. ప్రత్యేక వ్యక్తిత్వాన్ని వదులుకుని సమష్టి వ్యక్తిత్వాన్ని అలవరచుకున్న వారు. కల్లోల సంధ్యలో సంఘర్షణ పడిన వారు. సరిగ్గా ఆయన వర్ధంతి నాడే నా చేతికో పుస్తకం అందింది. దాని పేరే సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శికి, పాలిట్ బ్యూరో సభ్యత్వానికి నా రాజీనామా.

...


గుర్రం విజయకుమార్. సీపీఐ ఎంఎల్ నాయకుడు. సిద్ధాంతం చదివిన వారు. ఆయన నాకీ పుస్తకం ఇమ్మన్నారంటూ- ఆయన మిత్రుడు, నాకూ పరిచయమున్న- ముప్పాళ్ల భార్గవ శ్రీ ఫోన్ చేశారు. విజయవాడ ఏలూరురోడ్డులోని విశాలాంధ్రలో ఇవ్వండి నేను తీసుకుంటానని చెప్పా. అనుకున్నట్టే ఆయన అక్కడిచ్చిన పుస్తకాన్ని ఆ సాయంత్రం తెచ్చుకున్నా. సుందరయ్య వర్ధంతినాడే ఈ పుస్తకం నా చేతికందడం కాకతాళీయమే కావొచ్చు కానీ గుర్రం విజయ్ కుమార్ నాకు ఎందుకిమ్మన్నారో తెలియదు. కమ్యూనిజమంటే మోజే తప్ప చదివింది తక్కువ. వృత్తిధర్మంలో భాగంగా చాలా ఏళ్లపాటు కమ్యూనిస్టు పార్టీల వార్తలు రాశా. బహుశా అదే కారణమై ఉండొచ్చు. పార్టీ అంతర్గత వ్యవహారాలు, కుమ్ములాటలు, రాజీనామాలాంటి వార్తలంటే పత్రికలకు, విలేఖర్లకు మక్కువెక్కువ. చాలా సందర్భాలలో నేనూ అలాంటి తుంటరి వార్తలు రాసి కొందరి చీవాట్లు, మరికొందరి మెచ్చుకోళ్లు పొందా. అది కూడా కారణమేమో. ఏమైతేనేం, డబ్బులు ఎవరికీ ఊరికే రావన్న యాడ్ కి భిన్నంగా ఈ పుస్తకం నాకు ఉద్దరగానే దక్కింది.

.....

1970-1980ల మధ్యకాలం.. దేశానికి గడ్డుకాలం. రైతాంగ పోరాటాలు, ఎత్తుగడల పంథాలు సన్నగిల్లాయి. అధికారమే సర్వస్వమైంది. కాంగ్రెస్ కు పోటీ కమ్యూనిస్టులనే భావన సడలింది. మతమంటూ శివాలెత్తినోళ్లు ఓ పక్క, మితిమీరిన దేశభక్తులొకపక్క. ఇందిరాగాంధీ దేశంలో ఎమర్జెన్సీ పెట్టింది. తిట్టినోళ్లందర్నీ ఈడ్చిఈడ్చి కొట్టింది. గొంతెత్తితే పీకమీద కాలేసి తొక్కినంత పన్జేసింది. జైళ్లు నిండాయి. కీచు గొంతుకలు తప్ప పెద్ద నోళ్లు మూతపడ్డాయి. ఆ ఎమర్జెన్సీ కమ్యూనిస్టుల్లోనూ కలతలు రేపింది. కక్కా, మింగాలేకుండా చేసింది. మితవాదుల సడుగులిరిగాయని సంతోషపడాలో జనశక్తుల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఉడిగాయని బాధపడాలో తెలియని సందర్భం.

1975 ఆగస్టు 22... రాజీనామాపై..

ఈ తేదీకి ముందే అంటే 1975 జూన్ లోనో జూలైలోనో పుచ్చలపల్లి సుందరయ్య సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శికి, పొలిట్ బ్యూరో సభ్యత్వానికి రాజీనామా చేశారు. 1975 ఆగస్టు 8న ఎందుకు రాజీనామా చేయాల్సి వచ్చిందో సుదీర్ఘంగా వివరించారు. అందుకే ఈ పుస్తకం 128 పేజీలైంది.




ఎవరెవరితో ఏయే విషయాలపై ఘర్షణ పడాల్సి వచ్చిందో, ఎందుకు పడాల్సివచ్చిందో రాశారు. అయితే ఇవన్నీ దేశాన్ని ఎలా నడపాలనే దానిపై అభిప్రాయభేదాలే తప్ప సొంత ఆస్తుల కోసమో పదవుల కోసమో వచ్చినవి కావు. మొత్తం పది అంశాలపై సుందరయ్యకి పొలిట్ బ్యూరోతో, కేంద్రకమిటీతో తేడాలున్నట్టు తేల్తుంది. చదవాలనుకునే వారికి వీలుగా ఈ వివరణలుంటాయి.

## కరెంట్ షాక్ తో యువకుని మృతికి కారకుడైనా విద్యుత్ శాఖ లైన్ మెన్ కు ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష

**జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్.**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



2020 సంవత్సరంలో వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మైలార్ దేవరం పల్లి గ్రామంలో విద్యుత్ శాఖలో పనిచేసే లైన్‌మెన్ అబ్దుల్ జలీల్ ఎల్‌సి తీసుకోకుండా నిర్లక్ష్యం తో కుషా రెడ్డి అనే యువకుడిని కరెంట్ పోల్‌పైకి ఎక్కించి, షాక్ తో అతని మృతికి కారణమయ్యాడు. ఇట్టి కేసులో వాదోపవాదనలు విన్న వికారాబాద్ జిల్లా ప్రిన్సిపల్ మరియు సెషన్స్ జడ్జి శ్రీ డా. ఎస్. శ్రీనివాస్ రెడ్డి నిందితునికి ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ. 25,000/- జరిమానా విధించడం జరిగింది అని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ తెలియజేయడం జరిగింది.

**జరిమానా చెల్లించడంలో విఫలమైతే, నిందితుడు అదనంగా ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష అనుభవించవలసి ఉంటుంది.**

ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడే విధంగా పని చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పి పి): పి. సుధాకర్ రెడ్డి, మొదటి ధర్యాప్తు అధికారి అప్పటి వికారాబాద్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు, రెండవ ఐఓ అప్పటి వికారాబాద్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ప్రస్తుత ఇన్‌స్పెక్టర్ బి. భీమ్ కుమార్, బ్రీఫింగ్ అధికారులు ఎస్. శ్రీనివాస్, ఎస్.ఐ., సత్యనారాయణ, ఎస్.ఐ. సీడీవో, ఎల్. నరేందర్, ఏ.ఎస్.ఐ., లైసనింగ్ అధికారులు ఎస్. శ్రీనివాస్, ఎస్.ఐ.చంద్ర శేఖర్, ఏ.ఎస్.ఐ., లను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

## లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, హాఫీజ్ పేట్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకి దుప్పట్ల పంపిణీ

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మంగళ వారం రోజు హాఫీజ్ పేట్ లో బాలింగ్ గౌతమ్ గౌడ్ అద్వర్యంలో జి హెచ్ ఎం సి మున్సిపల్ పారిశుద్య కార్మికుల సేవలను గుర్తించి చలికాలం సందర్భంగా వారికి దుప్పట్లను లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అమర్నాథ్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ డిస్టిక్ గవర్నర్ విజయ్ లక్ష్మి, పద్మావతి, డిస్టిక్ క్యాబినెట్ జనరల్ మర్రి ప్రవీణ్, షిఫ్ట్ గవర్నర్ శ్రీనివాస్, జోన్ చైర్మన్ కృష్ణ గౌడ్, రీజనల్ చైర్మన్ రమణ, మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, రీజనల్ కోఆర్డినేటర్ లక్ష్మిరెడ్డి, కరుణాకర్ గౌడ్ , ఆనంద్ గౌడ్, నర్సింహా గౌడ్ ,శ్రీనివాస్ గౌడ్ . వెంకటేష్ గౌడ్ , శంకర్ యాదవ్ ,శ్రీహరి గౌడ్ ,బాబు గౌడ్ ,మల్లేష్ పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో డిస్టిక్ గవర్నర్ అధికారిక పర్యటనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. హపీజ్ పేట్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ను ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు.



## జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**



జూబ్లీహిల్స్ నియోజకవర్గ నూతన ఎమ్మెల్యే గా ఎన్నికైన నవీన్ యాదవ్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ భోరా?డే ను శేరిలింగంపల్లి సర్కిల్ ఆఫీసు లో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను శాలువాతో సత్కరించి అభినందన లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## " ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" కార్యక్రమం ద్వారా సైబర్ నేరాల పట్ల అవగాహన

**జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన పెంచేందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో, "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో 42 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమం డిసెంబర్ 2 నుండి జనవరి 12 వరకు ప్రతి వారం ఒక్క ప్రత్యేక థీమ్‌తో అవగా హన కార్యక్రమాల రూపంలో చేపట్టబడు తుంది.ఈ కార్యక్రమం భాగంగా, ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో కళాశాల విద్యార్థినులు, విద్యార్థులకు ఆన్‌లైన్ జూమ్ మీటింగ్ ద్వారా సైబర్ నేరాలపై అవ గాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివదర్ రెడ్డి ఆధ్వర్యంలో రూపొం దించిన "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పోస్టర్‌ను ఈ సందర్భంగా విడుదల చేశారు. అనం తరం విద్యార్థులతో సైబర్ నేరాలకు మోస పోకూడదనే ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా ఎస్పీ విద్యార్థులతో మాట్లాడుతూ సైబర్ నేరాలను నివారించాలంటే మార్గం ప్రజల్లో అవగాహన కల్పించడమే, చదువు కున్న యువత సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుంటే తమ కుటుంబ సభ్యులకు, పరిసరాల్లోని ప్రజలకు కూడా తెలియజేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే సైబర్ నేరగాళ్లు వంటి పద్ధతులతో మోసాలను చేస్తున్నారు కాబట్టి ఏ అను మానాస్పద లింకులు, ఫైళ్ళు క్లిక్ చేయ వద్దని సూచించారు.ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని, ఎం సి ఆర్ పి పోర్టల్ ) లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ తక్షణ చర్య తీసుకుంటుం దని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీబి.రాములు నాయక్ ,డిసిఆర్‌బి డిఎ స్పి జానయ్య కళాశాల విద్యార్థి నులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఎన్నికల సంధార్బంగా పోలీస్ అధికారులు అన్నీ శాఖలతో కలసి సమన్వయంతో పనిచేయాలి

**జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వికారాబాద్ జిల్లాలో జరగనున్న పంచాయతీ ఎన్నికల దృష్ట్యా, జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ మోమిన్‌పేట్ , నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్‌లను ఆకస్మికంగా సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ల ఆవరణలను, స్టేషన్ లోని రికార్డులను, రిసెప్షన్ మరియు వివిధ విభాగాల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్ల నిర్వహణ , సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. అనంతరం మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోమిన్‌పేట్ గ్రామంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని , ఎంపిడిఓ కార్యాలయంలోని డిఆర్‌సి కేంద్రాన్ని సందర్శించి అక్కడి బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించారు. తదనంతరం నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి, ఆ పరిధిలోని ఏక్ మామిడి గ్రామంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని కూడా సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అధికారులను సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. జిల్లాలో పంచాయతీ ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా చూడాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొ నే ప్రతి పోలీస్ అధికారి సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా తమకు కేటాయించిన పోలింగ్ లొకేషన్ల యొక్క భౌగోళిక పరిస్థితులు, గత ఎన్నికల చరిత్ర, మరియు అక్కడ ఉన్న సున్నితమైన అం శాల గురించి ప్రతి ఒక్కరూ పూర్తి అవగా హన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. రెవెన్యూ ఇతర శాఖల అధికారులతో సమ న్వయం చేసుకుంటూ, టీమ్ వర్క్ తో పని చేయాలని, ఎక్కడా చిన్న పొరపాటు కూడా జరగకుండా విధి



నిర్వహణలో బాధ్యతగా ఉండాలని ఎస్పీ సిబ్బందిని ఆదేశించారు.

# గ్రేస్ ఓల్డ్ ఏజ్ హెూమ్‌లో యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యుడు చల్లగుల్ల వినయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ గ్రేస్ ఓల్డ్ ఏజ్ హెూమ్ వద్ద ప్రత్యేకమైన అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది.మానవ సేవయే మాధవ సేవ" అనే మహెూన్నత స్ఫూర్తితో ఈ కార్యక్రమం ద్వారా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అనాథ పిల్లలకు భోజన వితరణ అందించారు.అనంతరం కేక్ కటింగ్ చేసి, స్వీట్స్ పంపిణీ చేయడం ద్వారా వినయ్ పుట్టినరోజు వేడుకను ఆనందోత్సాహాలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకుడు, చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ.. సమాజంలోని నిరుపేదలు, వృద్ధులు, అనాథల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఇంతకుముందు కూడా ట్రస్ట్ ఆధ్వర్యంలో పుట్టినరోజు సందర్భాలను సేవా కార్యక్రమాలుగా మార్చి, పేదలకు ఉచిత అన్నదాన సేవను అందిస్తున్నామని పేర్కొన్నారు.మానవతా విలువలను విస్తరించడం ట్రస్ట్ యొక్క ప్రధాన లక్ష్యమని, అలాగే యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక మందికి ఉచిత సేవలు అందించి ప్రజల మన్ననలు పొందుతున్నామని తెలిపారు.ఈ సేవా కార్యక్రమంలో ఉదయ్ కిరణ్, వంశీ, గొకినేపల్లి రమేష్, వినోద్, కామినేని వాసు, సతీష్, సాయి నిఖిల్, వినయ్, భార్గవ్ తదితర సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకి ఉచితంగా డిక్షనరీల పంపిణీ

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

శేరిలింగంపల్లి డివిజన్ లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ శేరిలింగంపల్లి వారి ఆధ్వర్యంలో పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ జి.బాబురావు సహకారంతో విద్యార్థులకు ఉచిత డిక్షనరీల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని డిక్షనరీలు పంపిణి చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్, లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ కింగ్స్ ప్రెసిడెంట్ రాగం నాగేందర్ యాదవ్, లయన్స్ క్లబ్ 320డి గవర్నర్ అమర్ నాథ్ రావు ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ... విద్యార్థులు కష్టపడి చదివితేనే మంచి భవిష్యత్తు ఉంటుందని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చదివినప్పుడే ఉజ్వల భవిష్యత్తుకు మార్గం సుగమం అవుతుందని అన్నారు. విద్య అనేది సామాజిక స్థిరత్వాన్ని ప్రోత్సహించే ఒక శక్తివంతమైన మార్గమని ఉన్నత విద్య



తో దేశాభివృద్ధికి తోడ్పడవచ్చని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి, వారి భవిష్యత్తుకు తోడ్పడటానికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అందులో భాగంగా ఉపాధ్యాయుల కోరిక మేరకు తక్షణమే రూ. 1లక్ష రూపాయలతో సీసీ కెమెరాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల అభివృద్ధికి ఇంకా ఏవైనా పనులు కానీ సమస్యలు కానీ ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ శేరిలింగంపల్లి లయన్స్ క్లబ్ 320డి గవర్నర్ అమర్ నాథ్ రావు, విజయలక్ష్మి, ప్రవీణ్, డి లక్ష్మినారాయణ గౌడ్, అశోక్ గౌడ్, జనార్ధన్ రెడ్డి, సుధీర్, నర్సింలు, కరుణాకర్, రీజియన్ చైర్మెన్ రమణ, రంగారెడ్డి పి ఆర్ టి యు అధ్యక్షులు మహేందర్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బల్వంత్ రెడ్డి, ఉదయ కుమారి, కర్ణ, లక్ష్మి, వీరేశం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ లో ఘనంగా కె.ఎం.ఎస్ కన్వెన్షన్ రిసార్ట్ ప్రారంభోత్సవం

**హయత్ నగర్ నీలగిరి వార్త (డిసెంబరు2):**

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన కె.ఎం.ఎస్ కన్వెన్షన్ రిసార్ట్ ప్రారంభోత్సవం మరియు అయ్యప్ప స్వాముల మహా పడిపూజ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రహదారుల అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని రిసార్ట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తుర్కయంజాల్ లో రిసార్ట్, ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసినందుకు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. కస్టమర్లకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించి వారి మన్ననలు పొందాలని సూచించారు. వారు రాజకీయంగా, వ్యాపార రంగంలో మరింత ఎదిగి ఉన్నత స్థానానికి చేరాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, తుర్కయంజాల్ మున్సిపాలిటీ



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ మాట్లాడుతూ..నగర శివార్లలోని పచ్చని ప్రాంతంలో, అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరువలో ఈ రిసార్ట్ నిర్మించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు ప్రశాంతమైన వాతావరణాన్ని, నాణ్యమైన సేవలను అందించాలనే ఉద్దేశంతో అత్యాధునిక సౌకర్యాలతో ఈ కన్వెన్షన్ రిసార్ట్‌ను ప్రారంభించాము. పెళ్లిళ్లు అయినా, కార్పొరేట్ ఈవెంట్స్ అయినా, లేదా కుటుంబంతో సరదాగా గడపడానికైనా ఇది చక్కని వేదిక అవుతుందన్నారు. ఇతర ప్రాంతాలతో పోలిస్తే అందుబాటులోనే ధరలు ఉన్నాయని తెలిపారు. మా ఈ కొత్త ప్రయత్నాన్ని మీరందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నానని కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, పలు పార్టీల నాయకులు, కార్య కర్తలు, కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఐఎమ్ ఎ ఆధ్వర్యంలో వినూత్న హాస్పిటల్ నందు మెగా వైద్య శిబిరం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

డిసెంబర్ 7వ తేదీన సూర్యాపేటలోని వినూత్న గ్యాస్ట్రో న్యూరో హాస్పిటల్ లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మరియు ఇండియన్ మెడికల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగే ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఐఎమ్ ఎ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ అన్నారు. మంగళవారం నాడు వినూత్న హాస్పిటల్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో గతంలో ఎన్నడూ జరగని విధంగా ఉదరకోశ వ్యాధులకు, నరాలకు సంబంధించిన వ్యాధులపై అతిపెద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామని అనేక రకాల ఖరీదైన పరీక్షలను ఉచితంగా చేస్తామని కాబట్టి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మలబద్ధకం, రక్త విరోచనాలు తలనొప్పి ఫిట్స్, కడుపు నొప్పి నరాలకు సంబంధించిన వ్యాధులతో బాధపడేవారు డిసెంబర్ 7వ తేదీన హాస్పిటల్ కి వచ్చి ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకుని చికిత్స పొందవచ్చని వారు చెప్పారు. సూర్యాపేటలో గత 30 సంవత్సరాల నుంచి ఐఎమ్ ఎ ఆధ్వర్యంలో 200ల హెల్త్ క్యాంపులు నిర్వహించామని త్వరలోనే క్యాన్సర్ రాకుండా ముందస్తుగా ఇచ్చే రెండువేల రూపాయలు



ఖరీదు చేసే వ్యాక్సిన్ ని 100 మంది అమ్మాయిలకి ఉచితంగా ఇవ్వడానికి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎమ్ ఎ చైర్మన్ డాక్టర్ ఆనంద్ దాంగ్డే, డాక్టర్ రమేష్ నాయక్, వినూత్న హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రిజ్వాన్, డాక్టర్ ఉదయ్, సిబ్బంది పాల్గొన్నారు.

# నామినేషన్ల దాఖలు కోసం క్యూ కట్టిన అభ్యర్థులు

**గత రెండు రోజులుగా మందకోడిగా నామినేషన్ల ప్రక్రియ**

**మూడవ రోజు కూడా మధ్యాహ్నం వరకు అదే తీరు**

**మధ్యాహ్నం రెండు గంటల నుండి పెరిగిన అభ్యర్థుల రాక**

**నామినేషన్ కేంద్రంలోకి ఐదు గంటల వరకే అనుమతి ఉన్న ప్రభుత్వ నిబంధనల మేరకు కేంద్రం లోపలికి వెళ్లిన వారి వద్ద నుండి అర్ధరాత్రి వరకు కొనసాగిన నామినేషన్ల స్వీకరణ**

**ఒక్కొక్క అభ్యర్థి 1 నుండి 4 సెట్ల వరకు అందజేత**

**ముగిసిన నామినేషన్ల పర్వం**

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: డిసెంబర్ 02:**

మునగాల:మండలంలో ఈనెల 14న స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం రెండో విడతలో మండలంలోని ఆరు గ్రామపంచాయతీలో నామినేషన్ల కేంద్రాలను ఏర్పాటు చేయగా గత నెల 30 నుండి ఈ నెల రెండు వరకు కొనసాగిన నామినేషన్ల ప్రక్రియలో భాగంగా మొదటి రెండు రోజులు నామమాత్రంగా మందకోడిగా సాగింది అదేవిధంగా మూడవరోజు మధ్యాహ్న వరకు కూడా అంతగా నామినేషన్లు దాఖలు కాకపోవడం శోచనీయం ఇది ఇలా ఉంటే ఆఖరి రోజు మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి నామినేషన్ వేసే అభ్యర్థుల రాకతో నామినేషన్ కేంద్రాలు పోటెత్తాయి మండలంలో 22 గ్రామపంచాయతీలు 210 వార్డులకు నామినేషన్లు వేయవలసి ఉండగా ఉదయం పదిన్నర గంటల నుండి సాయంత్రం ఐదు వరకు నామినేషన్లు అందించవలసిన అభ్యర్థులు ఏడు నామినేషన్ కేంద్రాల్లో కలిపి మొదటి రోజు 5, మంది సర్పంచ్, 11 వార్డు సభ్యుల సంబంధించిన అభ్యర్థులు నామినేషన్లు వేయగా రెండవ రోజు 71 సర్పంచ్ అభ్యర్థులు, 190 మంది వార్డులకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు, కాగా మూడవ రోజు మధ్యాహ్నం వరకు మందకోడిగా కొనసాగిన నామినేషన్ల పర్వం మధ్యాహ్నం రెండు గంటల తర్వాత అభ్యర్థుల రాకతో పోటింగ్ పెరిగింది దీంతో సాయంత్రం ఐదు గంటలకు ముగిసిన నామినేషన్ల స్వీకరణ ప్రభుత్వ నిబంధనల మేరకు నామినేషన్ కేంద్రంలోకి వెళ్లిన ప్రతి ఒక్కరి నుండి నామినేషన్లు స్వీకరించవలసి ఉండటంతో అప్పటికే వందల సంఖ్యలో అభ్యర్థులు క్యూలో నిలబడి నామినేషన్ల దాఖలు కోసం వేచి ఉండాల్సిన అవసరం ఏర్పడింది దీంతో అధికారులు కేంద్రంలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి టోకెన్లు అందించి వరుస క్రమంలో అర్ధరాత్రి వరకు నామినేషన్లు స్వీకరించారు కాగా నామినేషన్ల పర్వం ముగిసింది అయితే నేడు నామినేషన్ల పరిశీలన జరగనున్నట్లు అధికారులు తెలిపారు.




# మునగాల మండల కేంద్రంలో సిమెంటు బల్లాలు ఏర్పాటు చేసిన

**సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 02**

మునగాల:మండలకేంద్రంలో కీర్తిశేషులు మండవ సీతారాములగౌడ్ జ్ఞాపకార్థం వారి కుమారుడు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో 5 సిమెంట్ బల్లాలు ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీ కంఠమహేశ్వర దేవాలయం, స్మశాన వాటిక, బస్టాండ్ సెంటర్, సుధాకర్ చికెన్ షాప్ దగ్గర భవిష్య మెడికల్, దగ్గర ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పెద్ద గౌడ్ నారగాని వెంకన్న సంగిశెట్టి నారాయణ ,సంగిశెట్టి సుధాకర్ ,నారగాని వెంకటేశ్వర్లు, కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# పది వేలు ఆర్థిక సాయం అందజేత

**మర్రిగూడ నీలగిరి వార్త డిసెంబర్ 02:**

మండలంలోని దామెర భీమనపల్లి గ్రామానికి చెందిన చిలివేరు యాదయ్య మరణం బాధాకరమని వారి కుటుంబానికి గ్రామానికి తీరని లోటని బిఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నడిమింటి కళమ్మ శ్రీను అన్నారు. అనారోగ్యం తో చిలివేరు యాదయ్య మరణిం చడం తో వారి కుటుంబ సభ్యులను పరమా ర్శించి ఆయన భౌతిక కాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచికి మారు పేరు యాదన్న ,గ్రామస్తులకు ఏదైనా సమస్య వస్తే ధైర్యం చెప్పేవారని అలాంటి వ్యక్తిని కోల్పోవడం గ్రామానికి తీరని లోటని అన్నారు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియచేశారు .ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిటిసి సిలువేరు విష్ణు నడిమింటి జంగయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలి

**ఖమ్మం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూదన్ రావు పిలుపు**

**నీలగిరి వార్త వైరా,:**

వైరా త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ సత్తాచాటాలని ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్ అన్నారు. వైరా మండలం, కే.జీ. సిరిపురం నందు కామినేని శ్రీనివాసరావు నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ జరుగుతుండగా, కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందనుకున్న చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రలోభాలకు గురి చేసి, పార్టీ మార్పించడం దౌర్భాగ్యమన్నారు. ఎన్నికల్లో విజయం కోసం అధికార పార్టీ స్థానిక సంస్థల ప్రజాప్రతి నిధులపై ఒత్తిడి తీసుకురావడం, నామినేషన్లు విత్‌డ్రా చేయాలని బెదిరించడం వంటివి గతంలో ఎన్నడూ జరగలేదని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. కామారెడ్డిలో 42% బీసీ రిజర్వేషన్లు ఇస్తామని డిక్లరేషన్ చేసిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన తర్వాత ఖమ్మం జిల్లాలో కేవలం 9% రిజర్వేషన్లు మాత్రమే ఇచ్చి బీసీలను మోసం చేసిందని మండిపడ్డారు. దమ్ముంటే 42% బీసీ అభ్యర్థులకు టికెట్లు కేటాయించి శ్వేత పత్రం విడుదల చేయాలని మంత్రులను డిమాండ్ చేశారు..తాజాగా నేలకొండపల్లి మండలం, శంకరగిరి తండాలో గిరిజన రైతు వీరన్న ఆత్మహత్య చేసుకోవడంపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, దీనిని ప్రభుత్వ హత్యగా అభివర్ణించారు..ప్రభుత్వ వైఫల్యం, రుణమాఫీ, కౌలు రైతులకు భరోసా లేకపోవడం వంటి కారణాల వల్లే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని, దీనికి జిల్లా మంత్రులు బహిరంగంగా



క్షమాపన చెప్పాలని అన్నారు..రుణమాఫీ, తులం బంగారం, స్కూటీలు, నిరుద్యోగ భృతి వంటి హామీలపై కాంగ్రెస్ నేతలు ప్రజలను మోసం చేశారని, ముఖ్యమంత్రి తన సొంత గ్రామంలో రుణమాఫీ నిరూపించలేక సవాళ్లను స్వీకరించలేని స్థితిలో ఉన్నారని విమర్శించారు.కాల్వల్లో చెత్త పేరుకుపోయి, వైకుంఠధామాలు పిచ్చి మొక్కలతో నిండిపోయాయని , కాంగ్రెస్ మోసాలను ప్రజలందరూ అర్థం చేసుకుని, బీసీలను, రైతులను, మహిళలను మోసం చేసిన ఈ ప్రభుత్వాన్ని స్థానిక ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని ఆయన మీడియా ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కట్టా కృష్ణర్జునరావు , వనమా విశ్వేశ్వరరావు, మద్దెల రవి , ప్రేమ కుమార్, దొంతేబోయిన శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు

# గృహ సముదాయాల మధ్యన పర్మనెంట్ రూమును ఏర్పాటు చేయవద్దని మహిళలు నిరసన

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని మున్సిపాలిటీ పరిధి డిండి రోడ్లో ఇటీవల శ్రీహన్సీ వైన్స్ ఏర్పాటు చేశారు. దీని వెంట పర్మెంటు రూము ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తుండగా శ్రీ సాయి కాలనీ మహిళలు మంగళవారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసి దొడ్డి జగతయ్య మాట్లాడుతూ గృహ సముదాయాల సమీపాన పర్మనెంట్ రూము ఏర్పాటు చేయడం తగదని అన్నారు. ఈ ప్రాంతం గుండా వెళ్లేటువంటి మహిళలకు భద్రత లేకుండా పోతుందని నివాస గృహాలతో పాటు జిమ్ము చర్చి గురుకుల పాఠశాల ఫంక్షన్ హాల్ లో ఉన్నాయని పర్మనెంట్ రూమును ఏర్పాటు చేయవద్దని జిల్లా కలెక్టర్కు ఎక్సైజ్ ,మున్సిపల్, కమిషనర్, పోలీస్ అధికారులకు నలగొండ జిల్లా అధికారులకు సైతం ఫిర్యాదులు చేశామని అయినా ఆగమేఘాల మీద పర్మిట్ రూమ్ నిర్మాణం చేపడుతున్నారని ఆయన తెలిపారు. ఇక్కడ ఏర్పాటు చేయడం మానుకోవాలని జిల్లా అధికారులు పర్మనెంట్ రూమును ఏర్పాటు చేయకుండా చూడాలని వారు కోరారు. లేనియెడల తాము నిరంతరం దశలవారీగా ఆందోళన కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.

**ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ వివరణ**

**శ్రీహన్సి వైన్స్ పర్మిట్ రూమ్ పర్మిషన్ తీసుకున్నారని తెలిపారు.**





# అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తా

**రేపాల లో నామినేషన్ దాఖలు చేసిన రేపాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖఅధ్యక్షులు వరికల రమేష్**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 02**

మునగాల:గ్రామఅభివృద్ధికి తాను అన్ని విధాలుగా కృషి చేస్తానని, గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ సహకరించాలని, రేపాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు వరికల రమేష్ అన్నారు. మునగాల మండలంరేపాల గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో రేపాల గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈసందర్భంగా రమేష్ ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న మౌలిక వసతుల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని తెలిపారు.ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని గ్రామ పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ పంచాయితీగా తీర్చి దిద్దుతానని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట మాజీ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, నాగిరెడ్డి నర్సిరెడ్డి, రేపాల గ్రామం మాజీ ఎంపీటీసీ సోమపంగు మోహన్, మాజీ సర్పంచ్ బెజవాడ కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఆయన అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థి విజ్ఞాన్ మంతన్ జాతీయ స్థాయి సైన్స్ టాలెంట్ పరీక్షలో వైష్ణవి విద్యారుల రాష్ట్రస్థాయిలో ప్రతిభ

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

విద్యార్థి విజ్ఞాన్ మంతన్ జాతీయ స్థాయి సైన్స్ టాలెంట్ పరీక్షలో సూర్యాపేట వైష్ణవి ఐఐటి ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పరీక్షకు అర్హత సాధించారు. ఈ పరీక్ష లెవెల్-1 లెవల్ -2 స్థాయిలలో ఇప్పటివరకు పరీక్ష నిర్వహించారు. ఈ రెండు లెవెల్స్ లలో విజయం సాధించిన విద్యార్థులు మాత్రమే రాష్ట్రస్థాయి పరీక్షకు అర్హత సాధిస్తారు. సూర్యాపేట నుండి ఒకే ఒక పాఠశాల నుండి ఇంతమంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి పరీక్షకు అర్హత సాధించడం జిల్లాలోనే మొదటిసారి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శైలజ కరస్పాండెంట్ కళావతి డైరెక్టర్ హర్షిత ఉపాధ్యాయ బృందం విజయం సాధించిన విద్యార్థులను అభినందించడం జరిగింది. రాష్ట్రస్థాయిలోసైతం విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థుల కృషి ,ఉపాధ్యాయుల మార్గదర్శకం తల్లిదండ్రుల సహకారం ఫలితంగా ఈ విజయం సాధ్యమైందని ప్రిన్సిపాల్ తెలియజేశారు.



# బీఆర్ఎస్ తరపున నామినేషన్ వేసిన అభ్యర్థి గొలుసు సత్యవతి

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల మేజర్ గ్రామ పంచాయతీ 5వ వార్డులో బీఆర్ఎస్ తరపున నామినేషన్ వేసిన అభ్యర్థి గొలుసు సత్యవతి (రవి) నామినేషన్ దాఖలు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సేలం వెంకటలక్ష్మి , మాజీ వార్డ్ సభ్యులు, అలాగే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామ ప్రజలు కూడా పెద్ద ఎత్తున హాజరై అభ్యర్థికి మద్దతు తెలిపారు.



# చింతపల్లి సాయి సన్నిధికి 11.76 క్వింటాళ్ల బియ్యం అందజేత

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ నగరానికి చెందిన గోవిందాద్రి గోశాల సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం గ్రూపు ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ రోడ్డులోని చింతపల్లి సాయిబాబా దేవాలయానికి 11.76 క్వింటాళ్ల బియ్యం అందచేశారు. చింతపల్లిలో కొలువైన సాయి మందిరంలో నిత్యం వేలాది మందికి జరిగే "నిత్యాన్న ప్రసాదం"కు తమవంతుగా సభ్యులు, దాతల సహాయ సహకారాలతో సేకరించిన 11.76 క్వింటాళ్ల బియ్యాన్ని అందచేసినట్లు నిర్వాహకుడు గర్నెపెల్లి సుధాకర్ తెలిపారు. చింతపల్లి గోకులంలోని గోశాలలో 480 గోమాతలకు తమ 40 మంది సభ్యుల గ్రూపు ఆధ్వర్యంలో గ్రాసం, ఆకుకూరలు అందచేసి గోమాత సేవలో తరించామని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. చింతపల్లిలో ప్రత్యేక వాహనంలో సభ్యులంతా ఊరేగింపుగా నృత్యాలు చేస్తూ బియ్యం బస్తాలను తరలించి సాయి మందిరానికి అందచేయడం పట్ల స్థానిక వాసులు, సాయి సంస్థాన్ ప్రతినిధులు తమ బృందాన్ని అభినందించారని సుధాకర్ వెల్లడించారు. సాయి సన్నిధిలో వేద పండితుల చేతుల మీదుగా శేష వస్త్రంతో పాటు ఆశీర్వచనం అందుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని విష్ణు సహస్రనామ పారాయణం గ్రూపు సభ్యులు మూకుమ్మడిగా తెలిపారు.




# మడిపల్లి గ్రామంలో, గ్రామస్తులకు స్ఫూర్తిదాయ కంగా నిలుస్తున్న ఫ్లెక్సీ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హనుమకొండ జిల్లా మడిపల్లి గ్రామంలో ఒక కుటుంబం తమ ఇంటి ముందు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ, అందరి చూపులు ఆకర్షిస్తున్నాయి.నేను మడిపల్లి గ్రామ వాసిని, నోట్లకు అమ్ముడుపోయే ఓట్లు మా ఇంట్లో లేవు ఓట్ల కోసం నోట్లు పట్టుకొని మా ఇంట్లోకి ఎవరూ రాకండి తస్మాత్ జాగ్రత్త అనీ ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీ ఇప్పుడు హనుమకొండ జిల్లా వ్యాప్తంగా గ్రామస్తులకు స్ఫూర్తిదాయ కంగా నిలుస్తుందనీ ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఊరి బాగు కోసం, అభివృద్ధి కోసం ఆరాటపడే వ్యక్తిని మాత్రమే సర్పంచగా గెలిపిం చుకోవాలని, అందుకోసమే ఈ ఫ్లెక్సీ ఏర్పాటు చేశామని ఆ కుటుంబం తెలుపుతుంది.




# బాణాపురంలో ఐక్యత వన్నె తెచ్చింది

## ఉమ్మడి అభ్యర్థి సునీల్‌కుమార్ నామినేషన్

ముదిగొండ, డిసెంబర్ 2: నీలగిరి వార్త.

బాణాపురం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఈసారి అద్భుతమైన ఐక్యత నెలకొంది. గ్రామాభివృద్ధిశాంతి సామరస్యాన్ని లక్ష్యంగా పెట్టుకుని బీఆర్ఎస్, సీపీఎం, బీజేపీ, టీడీపీ పార్టీలు ఒకే వేదికపైకి వచ్చాయి. అన్ని పార్టీల నాయకులు సమావేశమై చర్చించిన తర్వాత తేజావత్ సునీల్ కుమార్‌ను ఉమ్మడి అభ్యర్థిగా ఎంపిక చేశారు.మంగళవారం సునీల్‌కుమార్ తన నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి నాలుగు పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. గ్రామంలో రాజకీయ భేదాలు పక్కనపెట్టి, "గ్రామం ముందుకు నడవాలి" అనే భావనతో అందరూ కలసి రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

### అభివృద్ధే లక్ష్యం.

గ్రామంలో అనవసర రాజకీయ సంఘర్షణలు, ఎన్నికల టెన్షన్ లేకుండా ప్రజల సమస్యలు త్వరగా పరిష్కరించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ ప్రతినిధులు తెలిపారు.సునీల్‌కుమార్ సేవాభావం, ప్రజలతో దగ్గర బంధం, యువతకు ప్రాధాన్యత ఇచ్చే నాయకత్వం ఉండటం వల్లనే ఆయనను ఉమ్మడి అభ్యర్థిగా ఎన్నుకున్నామని చెప్పారు.

### శాంతియుత ఎన్నికలకు దారి.

గ్రామం మొత్తం ఒకే అభిప్రాయంతో ముందుకు రావడం వల్ల ఈసారి ఎన్నికలు శాంతియుతంగా జరుగుతాయని నాయకులు నమ్ముతున్నారు. పంచాయతీ పనులు వేగంగా సాగేందుకు, అభివృద్ధి కార్యక్రమాలు సాఫీగా అమలు కావడానికి ఈ ఐక్యత పెద్ద సహాయం చేస్తుందని వారు పేర్కొన్నారు.

### పజల ఆకాంక్ష

గ్రామ ప్రజలు కూడా ఈ నిర్ణయాన్ని హర్షించారు. "పార్టీలు ఏకతాటిపై రావడం గ్రామానికి మంచిదే. అభివృద్ధి కోసం ఈ ఐక్యతాబలం కొనసాగాలి" అని చాలా మంది అభిప్రాయపడ్డారు.అన్ని పార్టీలు, గ్రామ ప్రజలు కలిసి సునీల్‌కుమార్ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ సంఘీభావం వ్యక్తం చేశారు.బాణాపురం గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఏర్పడిన ఈ ఏకత్వం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.





# ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు

**ఉత్సాహంగా పనిచేయండి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండికార్యకర్తలకు పిలుపునిచ్చిన డిసిసి అధ్యక్షులు నూతి**

ఖమ్మం నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 2:

జిల్లాలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేసే తమ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను అన్ని గ్రామ పంచాయతీలలో గెలిపించుకోవాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీతో పాటు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు నూతి సత్యనారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ. . డిసిసి అధ్యక్షులుగా పదవీ బాధ్యత చేపట్టే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరై ఆశీర్వదించిన డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లుబట్టి విక్రమార్కకు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. అంతేకాకుండా శాసనసభ సభ్యు లు మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమయి , మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పిసిసి సభ్యులు అధ్యక్షులు మహ్మద్ జావేద్ కు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి కు, కార్పొరేషన్ లు చైర్మన్ లు రాయల నాగేశ్వర్ రావు, నాయుడు సత్యనారాయణ,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిపాటి వెంకయ్య కు, బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులకు అనుబంధ సంఘ అధ్యక్షులకు, పెద్ద ఎత్తున హాజరైన పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఖమ్మం జిల్లా అంటే కాంగ్రెస్ కంచుకోట అని స్థానిక సంస్థల ఎన్నికల్లో మరో మారు రుజువు చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి పథకాలు నేడు సజీవ సాక్షాలుగా ఉన్నాయని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అధికార పార్టీ అభ్యర్థి తోనే సాధ్యం అవుతుందని అన్నారు. అత్యధిక పంచాయతీలు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లాను రోల్ మోడల్ గా మరోసారి నిలపాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కల సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందన్నారు. జిల్లాలో కాంగ్రెస్ కార్యకర్తలకు ముగ్గురు మంత్రులు నిత్యం అందుబాటులో ఉంటున్నారని వారి సహాయ సహకారాలతో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించి వారి చేతుల్లో పెట్టడమే కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రధాన కర్తవ్యంగా ఉందన్నారు. మరింత ఉత్సాహంతో పనిచేసి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన కోరారు



# కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా మహమ్మద్ అయూబ్‌కి

**నియామకపత్రం అందచేసిన మహేష్ కుమార్ గౌడ్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇటీవల ప్రకటించిన నూతన జిల్లా అధ్యక్షులకు గాంధీ భవన్‌లో ఏఐసీసీ జాబితా ప్రకారం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా నియమితులైన మహమ్మద్ అయూబ్ నియామకపత్రం అందుకున్నారు. తనను వరంగల్ జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, విశ్వనాథన్, సచిన్ సావంత్, రాష్ట్ర రథసారథి మహేష్ కుమార్ గౌడ్‌లకు అయూబ్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి, తూర్పు శాసనసభ్యులు కొండా సురేఖ, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, అలాగే పూర్వ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఇతర నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తనపై బాధ్యత ఉంచిన పార్టీ నాయకుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, ప్రతికూలతలను అధిగమిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలందరికీ అండగా ఉంటానని మహమ్మద్ అయూబ్ హామీ ఇచ్చారు.




ఏఐసీసీ, పిసిసి పిలుపు మేరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అహర్నిశలు శ్రమిస్తానని పేర్కొన్నారు. తన ఎదుగుదలలో కీలక పాత్ర పోషించిన పత్రిక మీడియా మిత్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకం గత పదేళ్లుగా కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు లభించిన గుర్తింపుగా భావిస్తున్నానని అయూబ్ అన్నారు.

# నా యొక్క స్టడీ సర్టిఫికెట్స్ ను ఇప్పించగలరని

## ఎల్లారెడ్డి ఎమ్మెల్యేను వేడుకున్న బాధితురాలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీలో నా యొక్క స్టడీ సర్టిఫికెట్ ఉన్నాయి, మా ఆర్థిక పరిస్థితి బాగాలేదు నా యొక్క స్టడీ సర్టిఫికెట్స్ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే గారు ఇప్పించగలరని శెట్పల్లి సంగారెడ్డి గ్రామానికి చెందిన మఠం సాత్విక ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మఠం సాత్విక మాట్లాడుతూ లింగంపేట మండలం శెట్టిపల్లి సంగారెడ్డి గ్రామానికి చెందిన మఠం సాత్విక మాట్లాడుతూ ఇంటర్మీడియట్ గీతా జూనియర్ కళాశాల మెదక్ జిల్లాలో చదవడం జరిగిందని, ఇంటర్మీడియట్లో నాకు 16 వేల ర్యాంకు రావడం జరిగిందని, నేను మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ మేడ్చల్ జిల్లాలో తేదీ 22/10/2025 రోజున మొదటి సంవత్సరం కొరకు 54 వేల రూపాయలు కట్టి మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో అడ్మిషన్ తీసుకోవడం జరిగిందని, నా దురదృష్టవశత్తు మా నాన్న చనిపోవడం, మా అమ్మకు యాక్సిడెంట్ కావడంతో మా అమ్మను ఎవరు చూసుకోలేని పరిస్థితిలో ఉన్నారని , మా ఆర్థిక సోమత బాగా లేదు అందుకని నేను మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ మేడ్చల్ లో కట్టిన 54 వేల రూపాయలు, నా యొక్క స్టడీ



సర్టిఫికెట్ ఇప్పించగలరని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ని చేతులెత్తి వేడుకుంటున్నాను అన్నారు. నేను ఒకే ఒక్క కూతురును మా అమ్మను ఎవరు చూసుకునే వారు లేరు అందుకని ఎలారెడ్డి ఎమ్మెల్యే మదనమోహన్ రావు గారలాల్ నా యొక్క స్టడీ సర్టిఫికెట్స్ ఇప్పించగలరని వేడుకుంటున్నాను అన్నారు.

# కరీంనగర్ కలెక్టర్ పమేలాసత్పతి భరత్ గౌరవ్ అవార్డు

**టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో.**

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

హైదరాబాద్ అవాసా హోటల్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఐఏఎస్ కి ప్రతిష్ఠాత్మక లి"భరత్ గౌరవ్ అవార్డు"ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ , చిన్నజీయర్ స్వామి అందజేశారు. ప్రజాసేవ, పరిపాలన, వినూత్న కార్యక్రమాల రూపకల్పనలో చేసిన విశిష్ట కృషిని గుర్తిస్తూ ఈ అవార్డు ప్రదానం జరిగింది.సందర్భాన్ని పురస్కరించుకుని టీఎన్జీవోల సంఘం తరపున జిల్లా కలెక్టర్ కి శాలువా అలంకరించి, పుష్ప గుచ్ఛాలతో ఘన సన్మానం నిర్వహించారు. సన్మాన కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదలు, అనాధలు, బలహీన వర్గాల కోసం అమ్మ ప్రేమతో పనిచేస్తూ, కరీంనగర్ జిల్లా అడ్మినిస్ట్రేషన్ ద్వారా ఒక అనాధ బాలికకు వివాహం నిర్వహించడం మానవత్వానికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచిందన్నారు."ఆరోగ్య మహిళ" పేరిట ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రత్యేక హెల్త్ సెషన్ల ద్వారా గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందజేస్తూ, "మహిళ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుంది" అనే భావనను కార్యరూపంలో నిలబెట్టారని పేర్కొన్నారు.పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు నూతన ప్రోత్సాహం ఇస్తూ, మళ్లీ బడిబాట పట్టించే ప్రత్యేక మార్గదర్శక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.పనిచేసే ప్రాంతపు భాష, సంస్కృతులను స్వయంగా నేర్చుకుంటూ ప్రజల మనసుల్లో స్థానం సంపాదించిన అరుదైన అధికారిణి పమేలా సత్పతి అని అన్నారు. తెలంగాణ భాష%–సంస్కృతిని నేర్చుకోవటం ఆమె ప్రజల పట్ల ఉన్న ప్రేమకు నిదర్శనమన్నారు.మాట వినికిడి లోపం ఉన్న విద్యార్థుల అవసరాలను అర్థం చేసుకోవడానికి స్వయంగా సైన్ లాంగ్వేజ్ నేర్చుకుని దివ్యాంగుల కోసం విశేష సేవలు అందిస్తున్నారని తెలిపారు.శిశు ఆరోగ్యం, ప్రసవం, బాలల పుట్టుకకు అవగాహన కల్పించేందుకు పాటల రూపంలో సందేశాలు అందించి ప్రజల్లో చైతన్యం పెంచుతున్నారని ప్రశంసించారు.ప్రభుత్వ దవాఖానలపై నమ్మకం పెంచేందుకు స్వయంగా ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకుని ప్రజల్లో విశ్వాసాన్ని పెంచడం ఆమె సేవాభావానికి



నిదర్శనమని చెప్పారు. బడుగు%–బలహీన వర్గాలు ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించుకునేలా నిరంతరం ప్రోత్సహిస్తున్నారని తెలిపారు.ఇంతటి సేవా తపన, మనసున్ని లాగుకునే మాన వత్వం కలిగిన జిల్లా కలెక్టర్‌ను కరీంనగర్ ప్రజలు, ఉద్యోగ వర్గాలు "నా బలం నా భవిష్యత్తు" అనే భావంతో చూస్తున్నారని తెలిపారు. భరత్ గౌరవ్ అవార్డు అందుకోవడం ద్వారా ఆమె సేవలకు మరింత గుర్తింపు లభించడం కరీంనగర్ జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షకార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి, సంఘం లక్ష్మణరావు, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాగి శ్రీనివాస్, కార్యదర్శి సర్దార్ ఆర్మీందర్ సింగ్, తిరుమల శారద, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులుకార్యదర్శులు కోట రామస్వామి, శంకర్, లవ్ కుమార్, కమలాకర్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తపస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కుమారస్వామి,రాజు ఎన్నిక

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**



తపస్ ఇల్లందకుట మండల అధ్యక్షులుగా గట్టు.కుమారస్వామి,ప్రధాన కార్యదర్శిగా మూడావత్ రాజులను తపస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కట్ట రాజేశ్వర్,ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు,జిల్లా ఎన్నికల అధికారి అంబటి వేణు కుమార్ సమీక్షంలో ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా



ఎన్నికైన మండల అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి మరింత కృషి చేస్తామని సభ్యుల సమస్యల పరిష్కారం కోసం ముందుంటాం మా ఎన్నికలకు సహకరించిన యూనియన్ నాయకులకు జిల్లా బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బిసి సంక్షేమ సంఘం నాయకులను ముందస్తు అరెస్ట్







**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

కరీంనగర్ లోని డిసిసి కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేయడానికి వెళుతున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్ రాజు , బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ , రాష్ట్ర ప్రచార కార్యదర్శి జి ఎస్ ఆనంద్ , జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషలక్ష్మి , జిల్లా కన్వీనర్ మియాపురం రవీంద్ర చారి తోపాటు బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులను సీఐ సృజన్ రెడ్డి ముందస్తు అరెస్టు చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.. జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ మాట్లాడుతూ రేపు హుస్నాబాద్ లో నిర్వహించే సీఎం ప్రోగ్రాం అడ్డుకుంటామని తెలిపారు. సీఎం కామారెడ్డి లో ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ల డిక్లరేషన్ను రేపటి సభలో ప్రసంగించాలని లేనిపక్షంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని అన్ని బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులు కుల సంఘాల నాయకులు ప్రధాన రాజకీయ పార్టీ నేతలు అందరం కలిసి నిరసన వ్యక్తం చేస్తూ సభ ముట్టడి చేస్తామని వారు తెలిపారు.. డిసెంబర్ 8 , 9 వ తేదీన ఢిల్లీలో జరిగే జంతర్ మంతర్ వద్ద మహాధర్నా , పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి వేలాదిమంది తో తరలి వెళు_న్నామని తెలిపారు.త్వరలో బీసీల కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు..

# కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీ లోకి చేరిన మర్తనపేట సర్పంచ్ అభ్యర్థి

**మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి ఆధ్వర్యంలో**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం మర్తనపేట గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి కాలకోట భాగ్య చంద్రయ్య కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీ లోకి 15 మంది కార్యకర్తలతో కలిసి మంగళవారం చేరారు వారికి మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సీనియర్ నాయకులు రాఘవరెడ్డిలో కండువా కప్పి ఆహ్వానించారు. వారి వెంట గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ ప్యాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్ నాయకులు అరె మహేందర్ తదితరులు ఉన్నారు.





# మహా ధర్నా ఎవరికోసం? ఎందుకోసం?

**మీ వైఫల్యాలను ప్రభుత్వంపై నెట్టాలని చూస్తున్నారా? మీ నాటకాలను జర్నలిస్టులు గమనిస్తూనే ఉన్నారు... డబ్ల్యూజేఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్**

**కరీంనగర్ నీలగిరి వార్త డిసెంబర్ 2**

తమ అసమర్థతను, వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కొందరు జర్నలిస్టుల సమస్యలపై భారీ ధర్నా పేరుతో కొత్త నాటకాలకు తెరతీసారని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్ ఆరోపించారు. వాస్తవానికి ఈ నాయకుల కారణంగానే రాష్ట్రంలోని మెజారిటీ జర్నలిస్టులు ప్రభుత్వానికి దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ప్రభుత్వానికి మధ్య అగాథం పెంచి ప్రస్తుతం దానిని తమ ప్రయోజనాలకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. మంగళవారం కరీంనగర్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో రెండేళ్లుగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు రాకపోవడానికి కారణాలు, కారకులు ఎవరని ప్రశ్నించారు. అక్రిడిటేషన్ విధివిధానాలు నిర్ధారించడానికి ప్రభుత్వం నియమించిన కమిటీ ఇంత కాలం ఏం చేసిందని? ప్రశ్నించారు. అక్రిడిటేషన్ విధివిధానాల రూపకల్పన పూర్తయిందా? సంబంధిత నివేదిక ప్రభుత్వానికి సమర్పించారా? సమర్పిస్తే ప్రభుత్వమే కాలయాపన చేస్తుందా? వీటికి సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత రూపకల్పన కమిటీకి చైర్మన్గా ఉన్న వ్యక్తిపై ఉందన్నారు. తమ వైఫల్యాలను ప్రభుత్వంపై రుద్దేందుకు సంఘాల పేరుతో కొందరు ఆడుతున్న కపటనాటకాలను జర్నలిస్టు సమాజం గమనిస్తూనే ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం విషయంలో సమాచార శాఖ వైఫల్యం చెందిందని, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న వ్యక్తులు మాట్లాడడం, ప్రభుత్వ చలువతో అధికారంలోకి ఉండి అదే ప్రభుత్వం పై ధర్నాలకు ప్రోత్సహించడం కన్న విడ్డూరం మరొకటి ఉండబోదన్నారు.మీడియా అకాడమీ నిర్దిష్టమైన లక్ష్యాలతో ఏర్పడిందని, దానికి చైర్మన్ గా నియమించే వ్యక్తులకుఆ బాధ్య తలు కాకుండా సమాచార శాఖ నిర్వహి ంచే బాధ్యతలు కూడా అప్పగించడం ప్రస్తు త దుస్థితికి కారణమని ఆయన అన్నారు.ఇకపై మీడియా అకాడమీకి నియమించే వ్యక్తులను కేవలం అకాడమీ పనులకే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు.ప్రజాహితం కోసం ప్రభుత్వం చేస్తున్న పనులకు తెలంగాణ జర్నలిస్టుల మద్దతు కూడ కట్టడంలో వైఫల్యం చెందిన కొందరు నాయకులు ఒకటి రెండు నెలల్లో ముగియబోతున్న తమ పదవులు కాపాడుకునేందుకు కొత్త వేషాలతో ముందుకు వస్తున్న విషయాన్ని రాష్ట్రంలోని జర్నలిస్టులు గమనించాలన్నారు. అలాంటి వ్యక్తులు జర్నలిస్టు సంఘాల కంటే, డ్రామా కంపెనీలు నడుపుకుంటే బాగుంటుందని సూచించారు.ఈ సమావేశంలో డబ్ల్యుజేఐ జిల్లా అధ్యక్షుడు దారం జగన్నాథరెడ్డి, ప్రధాన కార్యదర్శి గుడాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మొగురం రమేష్, కోశాధికారి చిటుమల్ల మహేందర్ పాల్గొన్నారు.




# విస్తృత స్థాయి భేటీ అనంతరం: ఏఐసీసీ ఇంచార్జ్ విశ్వనాథన్‌తో కైలాస్ శ్రీనివాసరావు, ఇంద్రకరణ్ రెడ్డి ములాఖత్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

గాంధీభవన్ లో టిపిపిసిసి విస్తృత స్థాయి సమావేశం అనంతరం ఏఐసీసీ సెక్రెటరీ తెలంగాణ ఇంచార్జ్ మాజీ పార్లమెంట్ సభ్యులు విశ్వనాథన్ గారితో మాజీ డిసిసి అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ కైలాస్ శ్రీనివాస్ రావ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి గారు.



# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలంటూ టీయూడబ్ల్యూజే మహాధర్నా కరపత్రాల ఆవిష్కరణ

**టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్ కుమార్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 3న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహా ధర్నా కరపత్రాలను వేములవాడ పట్టణంలో మంగళవారం టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్ కుమార్,రాష్ట్ర లీగల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు రేగుల దేవేందర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పుట్టపాక లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి నూగురి మహేష్, జిల్లా జాయింట్ సెక్రెటరీ రాపల్లి శ్రీనివాస్ ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రెటరీ దూలం సంపత్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు మ్యాన శ్రీనివాస్, ఉల్లెందుల మల్లేశం, సయ్యద్ పాష జర్నలిస్టులు గడిల ప్రవీణ్ కుమార్ ఏంఏ కలీం పాషా గంప మహేష్ తోట అనిల్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు ఈ సందర్భంగా దండి సంతోష్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు కొత్తగా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని ఆరోగ్య భీమా పథకాన్ని పునరుద్ధరించాలని అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, వృత్తి



కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు డిసెంబర్ 3న హైదరాబాద్ మసాబ్ ట్యాంక్‌లోని రాష్ట్ర సమాచార కమిషనర్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు జరగనున్న మహా ధర్నాకు రాష్ట్ర, జాతీయ జిల్లా మండల నాయకులు తోడ్పడాలని, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.

# పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జి.సురేష్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు కామారెడ్డి 23వ జిల్లా మహాసభలు కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈనెల 28వ తేదీన నిర్వహించడం జరిగిందని రాష్ట్ర బాధ్యులు కామారెడ్డి జిల్లా కేంద్రంలో పిడిఎస్యు బలమైన విద్యార్థి ఉద్యమాలను నిర్మించినందుకు తనను జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియమించినందుకు బాధ్యతతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామన్నారు అనంతరం జిల్లా కమిటీ సభ్యులు ఈ బాధ్యత అప్పజెప్పినందుకు హర్షం వ్యక్తం చేశారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ప్రజల భద్రతలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు - ఎస్పీ రాజేష్? చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రజల భద్రత విషయంలో నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని చెక్‌పోస్ట్?ను మంగళవారం పరిశీలించారు. చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలకు సంబంధించిన రిజిస్టర్లు, రికా ర్డులను పరిశీలించారు. విధుల్లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం, నిషేధిత వస్తువుల రవాణా అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఎస్పీ పేర్కొన్నారు. దీనికోసం చెక్‌పోస్ట్ వద్ద బారికేడ్లను వినియోగిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. డ్యూటీ రోస్టర్ ప్రకారం.. సిబ్బంది క్రమబద్ధంగా విధులు నిర్వహించాలన్నారు. వాహనాలు, అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.అక్రమ కార్య కలా పాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ ఉండ దని ఎస్పీ స్పష్టం చేశారు. విధుల్లో ఎవరూ నిర్లక్ష్యం వహించరాదని, ప్రజలకు శాంతి భద్రతలు అందిచడమే పోలీస్ శాఖ లక్ష్య మన్నారు. ఎన్నికలను శాంతియు తంగా నిర్వహించేందుకు పోలీ సులు పూర్తి బాధ్యతతో పనిచేస్తు న్నార న్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు చేస్తు న్నామని చెప్పారు. ఇప్పటికే ఫ్లయింగ్? స్క్వాడ్?, చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఎన్నికలు ముగి సేవరకు ఈ బృందాలు నిరంతరం తనిఖీలు చేస్తాయని తెలిపారు. ఎస్పీ వెంట మాచారెడ్డి ఎస్సై అనిల్ సిబ్బంది ఉన్నారు.



# ప్రమాద కేసు దర్యాప్తులో విస్తుపోయే నిజం

## బీమా సొమ్ము కోసం అన్నను చంపిన తమ్ముడు

**కరీంనగర్,డిసెంబర్ 2 నీలగిరి వార్త:**

జరిగిన ఓ రోడ్డు ప్రమాదంపై దర్యాప్తు చేసిన పోలీసులకు అది హత్యగా తేలింది. ఈ ఘటన కరీంనగర్ జిల్లాలో జరిగింది. బీమా సొమ్ము కోసం ఓ వ్యక్తి.. సొంత అన్నను దారుణంగా హత్య చేసిన ఘటన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జరిగింది. టిప్పర్‌తో ఢీకొట్టి చంపి.. ప్రమాదంగా చిత్రీకరించాడు. మూడ్రోజుల క్రితం జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. నవంబరు 29న రామడుగు మండల కేంద్రానికి చెందిన మామిడి వెంకటేశ్ (39) టిప్పర్ ఢీకొని మృతి చెందినట్టు పోలీసులకు సమాచారం అందింది. శనివారం రాత్రి మట్టి తరలిస్తున్న టిప్పర్ బ్రేక్ డౌన్ కాగా.. వెంకటేశ్ టిప్పర్ ముందు భాగంలో మరమ్మతు చేస్తున్నాడు. ఇది గమనించని మృతుడి తమ్ముడు నరేష్.. టిప్పర్ స్టార్ట్ చేసి ముందుకు నడిపించాడు. వెంకటేశ్‌పై నుంచి టిప్పర్ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు‘ అని మృతుడి తండ్రి నర్సయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులకు నిందితుడి వ్యవహార శైలిపై అనుమానం రావడంతో మరింత లోతుగా విచారణ జరిపారు. వెంకటేశ్ హత్యకు కుట్ర ప్రణాళికను నిందితులు ఫోన్‌లో వీడియో తీశారు. ఆ వీడియో దొరకడంతో అసలు విషయం వెలుగు చూసింది. ఈ కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. మృతుడు వెంకటేశ్ పేరుతో రెండు నెలల్లోనే 10 కంపెనీలలో రూ.4.14 కోట్ల విలువైన బీమా పాలసీలు నరేశ్ తీసుకున్నట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. బీమా సొమ్ము కోసమే ఈ హత్య జరిగినట్టు పోలీసులు తేల్చారు.

# హరీష్ రావు కంట్రోల్‌లో రాష్ట్ర బిజెపి

## కీలు బొమ్మల్లా రామచందర్ రావు, ఏలేటి మహేశ్వర్ రెడ్డి టీపీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ ఛైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి

**హైదరాబాద్,డిసెంబర్ 2 నీలగిరి వార్త:**

హరీష్ రావు కంట్రోల్‌లో రాష్ట్ర బిజెపి నడుస్తోందని, తెలంగాణ రాజకీయాల్లో త్వరలో సంచలనం జరగబోతుందని టీపీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ ఛైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు చేతిలోకి తెలంగాణ బీజేపీ రిమోట్ కంట్రోల్ వెళ్లిపోయిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు చేతిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, బీజేఎల్పీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి కీలు బొమ్మల్లా మారిపోయారని అన్నారు. ఇక నుంచి హరీష్ కార్యక్రమాలను కేటీఆర్ కంటే ఎక్కువగా ప్రచారం వచ్చే విధంగా బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్రణాళిక చేస్తోందని చెందారు. తెలంగాణ రాజకీయాల్లో ఇద్దరు కీలక నేతలు.. హరీష్ రావు, ఈటల రాజేందర్ వ్యూహంలో ఇప్పుడు బీజేపీ చిక్కిందని అన్నారు. ప్రస్తుతం సామ చేసిన ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో హీట్ పెంచింది. మరోసారి హరీష్ రావు బీజేపీ తీర్థం పుచ్చుకుంటారనే వార్తలకు ఆద్యం పోసినట్టయింది. హరీష్ రావు బీజేపీలో చేరుతారంటూ వస్తున్న వార్తలు కొత్తేమి కాదు. గతంలో కూడా హరీష్ గులాబీ గూటి నుంచి ఎగిరిపోయి కాషాయ జెండా కప్పుకుంటున్నారని అనేక వార్తలు వచ్చాయి. ఈ వార్తలపై హరీష్ రావు పలుమార్లు స్పందించారు. ఆ వార్తలను ఖండించారు. తాను రాజకీయాల్లో ఉన్నంత వరకు బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటానని క్లారిటీ ఇచ్చారు. అయితే ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయబడ్డ ఎమ్మెల్సీ కవిత హరీష్ రావుపై సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. హరీష్ రావుతో జాగ్రత్తగా ఉండాలని కేసీఆర్, కేటీఆర్ లకు కవిత సూచనలు చేశారు. కాగా కవిత కూడా హరీష్ రావు బీజేపీ నేతలతో టచ్ లో ఉన్నారని పరోక్షంగా హింట్ ఇచ్చిన విషయం తెలిసిందే. మరి త్వరలో తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిమాణాలు జరుగుతాయని సామ రామ్మోహన్ రెడ్డి చేసిన ట్వీట్ నిజమవుతుందా? లేదా? అనేది వేచి చూడాలి.

# మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని చెక్‌పోస్ట్ ను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని చెక్‌పోస్ట్ ను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్శనలో ఎస్పీ చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలకు సంబంధించిన రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించి, విధుల్లో ఉన్న సిబ్బందికి పలు ముఖ్య సూచనలు చేశారు.ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, అక్రమ మద్యం మరియు నిషేధిత వస్తువుల రవాణా అవకాశాలు ఎక్కువగా ఉంటాయని గుర్తుచేస్తూ, చెక్‌పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన బ్యారికేడ్లను సక్రమంగా వినియోగిస్తూ ప్రతి వాహనాన్ని పద్ధతిగా, క్షుణంగా తనిఖీ చేయాలని ఎస్పీ ఆదేశించారు. డ్యూటీ రోస్టర్ ప్రకారం సిబ్బంది క్రమబద్ధంగా విధులు నిర్వహించాలనీ, వాహనాలు, అనుమానస్పద వ్యక్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజల భద్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం సహించబడదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, అక్రమ కార్యకలాపాలపై ఎట్టి పరిస్థి తుల్లోనూ రాజీ ఉండదు. విధుల్లో ఎవరూ నిర్లక్ష్యం వహించరాదు. ప్రజలకు శాంతి భద్రతలు అందిచడమే పోలీస్ శాఖ అత్యున్నత ప్రాధాన్యం. ఎన్నికలను శాంతి యుతంగా నిర్వహించేందుకు పోలీసులు పూర్తి బాధ్యతతో పనిచేస్తున్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు చేస్తున్నాం. ఇప్పటికే ఫ్లైయింగ్ స్క్వార్డ్స్,




చెక్‌పోస్టులు ఏర్పాటు చేశాం. ఎన్నికలు ముగిసేవరకు ఈ బృందాలు 24/7 తనిఖీలు కొనసాగిస్తాయి” అని తెలిపారు. ఈ పరిశీలన సందర్భంగా ఎస్పీ తో పాటు మాచారెడ్డి యస్ఐ, చెక్‌పోస్ట్ విధుల్లో ఉన్న సిబ్బంది ఉన్నారు.

# అంతర్రాష్ట్ర నకిలీ నోట్ల తయారీ చలామణి ముఠాకు భారీ దెబ్బ

మరో ఇద్దరి కీలక నిందితులపై పిడి యాక్ట్ అమలుఆర్థిక నేరాలపై ఉక్కుపాదం పిడి యాక్ట్ కింద ఏడాది పాటు బెయిల్ లేకుండా జైల్లోనే నిర్బంధ ఉత్తర్వులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర కామారెడ్డి జిల్లాలో నకిలీ నోట్ల తయారీ, చలామణి ముఠాను కట్టడి చేయడానికి జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు కొనసాగిస్తోంది. ఈ చర్యల భాగంగా, కీలక నిందితులపై పిడి యాక్ట్ అమలు చేస్తూ, అంతర్రాష్ట్ర ముఠాలోని మరో ఇద్దరు కీలక సభ్యులపై నిర్బంధ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వైన్స్ షాపులో రెండు నకిలీ ?500 నోట్లు వినియోగించిన కేసు %జతీ.చీశీ.551/2025 ఖ/о 179, 318(4) దీచీా% ఆధారంగా దర్యాప్తు ప్రారంభమై, జిల్లా పోలీసులు తెలంగాణతో పాటు పశ్చిమ బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాల్లో ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించి మొత్తం 11 మంది నిందితులను అరెస్ట్ చేశారు. ఇప్పటికే



లఖన్ కుమార్ దుబే (మధ్యప్రదేశ్), సత్యదేవ్ యాదవ్ (ఉత్తర్ ప్రదేశ్), సౌరవ్ డే (పశ్చిమ బెంగాల్) అనే ముగ్గురిపై పిడి యాక్ట్ అమలు చేయబడింది.ఇదే కేసులో మరో ఇద్దరు నిందితులు1. దివాకర్ చౌదరి ఏ బ్రిజేష్ కుమార్ గుప్తా (తండ్రి నందలాల్, ఉత్తర్ ప్రదేశ్),2. ఎ˘ ా రి నారాయణ భగత్ ఏ సంజయ్ (తండ్రి బిందిశ్వరి భగత్, పశ్చిమ బెంగాల్),పై నిందితులు ప్రస్తుతం నిజామాబాద్ సెంట్రల్ జైల్లో నిర్బంధంలో ఉన్నారు. జిల్లా కలెక్టర్, కామారెడ్డి జారీ చేసిన పిడి యాక్ట్ ఉత్తర్వులను 01.12.2025న ఇద్దరికి కామారెడ్డి టౌన్ ఎస్ హెచ్ ఓ నరహరి మరియు హెడ్ కానిస్టేబుల్ వి.ఎల్. నర్సింలు అధికారులు అధికారి కంగా అంద జేశారు.నకిలీ కరెన్సీ చలామణి ద్వారా ప్రజల్లో భయం, ఆర్థిక అస్థిరత సృష్టించే వారిని అరికట్టడంలో పిడి యాక్ట్ కీలకమైన చట్టం. ఈ ఉత్తర్వుల ప్రకారం నిందితులు ఒక సంవత్సరం వరకు బెయిల్ లేకుండా జైల్లోనే నిర్బంధంలో ఉండనున్నారు. నకిలీ కరెన్సీ నేరాలను పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు జిల్లా పోలీసులు ఉక్కుపాదంతో వ్యవహరిస్తున్నారని, ఇటువంటి తీవ్రమైన ఆర్థిక నేరాలపై ఎటువంటి సడలింపు ఉండదని అధికారులు స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, “నకిలీ నోట్ల ముఠాలు అమాయక ప్రజలను మోసం చేయడంతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయగలవు. ఇలాంటి నేరగాళ్లపై కామారెడ్డి పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటూనే ఉంటారు. నేరాలకు దూరంగా ఉండి బాధ్యతాయుత పౌరులుగా జీవించడం ప్రతి ఒక్కరి ధర్మం” అని తెలిపారు.

# 26 వేల వేతనం ఇవ్వాలని ఏఐటీయూసీ అనుబంధ సంఘం మెడికల్ ఎంప్లాయ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు. 26 వేల వేతనం ఇవ్వాలని ఏఐటీయూసీ, అనుబంధ సంఘం మెడికల్ ఎంప్లాయ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. గత కాంట్రాక్టర్ల సమయం అయిపోయి నందున నూతన కాంట్రాక్టర్లకు హాస్పటల్ టెండర్లు కామారెడ్డి ఎల్లారెడ్డి దోమకొండ బాన్సువాడ పిట్లం మద్దూరు జుక్కల్ గాంధారి జిల్లాలో ఉన్నటువంటి ఆస్పత్రులను పడకల పెంచాలని అదేవిధంగా సమాన పనికి సమన వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని. పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం పగడ్బందీగా అమలు చేయాలని. కార్మికులకు పని భద్రత కల్పించాలని మూడు రోజులపాటు ఈరోజు రేపు ఎల్లుండి మూడు రోజులపాటు రాష్ట్రవ్యా ప్తంగా ఆస్పత్రుల నందు ధర్నా నిర్వహించి. డిసెంబర్ 5వ తేదీన వైద్య విధాన పరిషత్ కమిషనర్ వద్ద భారీ బహిరంగ సభ ధర్నా నిర్వహిస్తున్నట్లు మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్. ఏఐటీయూసీ అనుబంధ సంఘం పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు. ఎల్. దశరథ్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి బాలరాజు ఏఐటీయూసీ జిల్లా నాయకులు ప్రవీణ్ కామారెడ్డి జిల్లా ఆస్పత్రి కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాస్. ఎండి రఫీక్ లక్ష్మి పాజియా




దేవయ్య పద్మ సునీత ప్రవీణ్ దేవరాజు జావిద్ భాస్కర్ అఖిల అనిత ఉమేర బేగం. నరసమ్మ జమున వెంకటలక్ష్మి దశరథ్ నరేష్ రామచంద్రం మునీర్ ఆర్ పద్మ గంగాధర్ దేవయ్య శ్రీనివాస్ ధర్నా కార్యక్రమంలో కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు పాల్గొన్నారు.. మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్. ఏఐటీయూసీ అనుబంధ సంఘం. ఎల్. దశరథ్. పి బాలరాజ్ కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏఐటీయూసీ పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ భద్రత అంశాలపై అవగాహన: జిల్లా ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి:్సైబర్ అవగాహన కార్యక్రమం “ఫ్రాడ్ క ఫుల్ స్టాప్” ప్రారంభం... కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ అవగాహన కార్యక్రమం “ఫ్రాడ్ క ఫుల్ స్టాప్” ఈ రోజు మధ్యాహ్నం 2:00 గంటలకు విద్యార్థులకు ప్రత్యేక వర్క్ షాప్‌తో ప్రారంభమైంది. తరువాత, మధ్యాహ్నం 3:30 గంటలకు రాష్ట్ర డీజీపీ మరియు డైరెక్టర్ ఆధ్వర్యంలో వర్చువల్ విధానంలోఓ ప్రధాన ప్రారంభోత్సవం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర, ఏఎస్పి బి.చైతన్య రెడ్డి, కామారెడ్డి సిబ్బంది, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.6 వారాల అవగాహన ప్రణాళిక (2 డిసెంబర్ 2025 12 జనవరి 2026) కింద ప్రతి వారం ప్రత్యేక సైబర్ భద్రత అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించబడుతుంది.

**ప్రధాన అంశాలు:**

వ్యక్తిగత సమాచారం రక్షణ, ఆన్‌లైన్ లింకులు, అనుమానాస్పద ఫోన్ కాల్స్, డబ్బు బదిలీపై జాగ్రత్తలు.్సైబర్ స్మార్ట్‌గా ఉండటం మరియు అవగాహనను ఇతరులకు పంచడం.కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు సైబర్ భద్రత ప్రతిజ్ఞ చేశారు.”నేను నా వ్యక్తిగత సమాచారాన్ని అజాగ్రత్తగా ఇతరులతో పంచుకోనని,ఆన్‌లైన్లో తెలియని లింక్లు నొక్కడం లేదా అనుమానాస్పద ఫోన్ కాల్లకు స్పందించనని, ధృవీకరణ లేకుండా ఆన్ లైన్లో ఎవరికీ డబ్బు బదిలీ చేయనని, సైబర్ స్మార్ట్ గా ఉండి,సైబర్ అవగాహనను పంచి, సైబర్–సురక్షిత తెలంగాణను నిర్మిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.”ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మరియు ఏఎస్పి సిబ్బంది మరియు విద్యార్థులతో కలిసి “ఫ్రాడ్ క ఫుల్ స్టాప్” పోస్టర్లను ఆవిష్కరించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ....ఈ అవగాహన కార్యక్ర మాలు ప్రజలు, విద్యార్థులు,యువత సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండడంలో కీలక పాత్ర పోషిస్తాయి.ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.జిల్లా పోలీస్ శాఖ, ప్రజలకు సైబర్ భద్రతపై







అవగాహన కల్పించడం మరియు సైబర్ నేరాల నుండి రక్షణ ఇవ్వడం కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉంది.

# కార్యకర్తల అభీష్టం మేరకే కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



చాగల్లు కార్యకర్త మనోభీస్టాన్ని తెలుసుకుని పార్టీ గ్రామ మండల జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయి సంస్థాగత నిర్మాణం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా పరిశీరాలకులు జార?ండ్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి అంబా ప్రసాద్ అన్నారు.తూర్పుగోదావరి జిల్లా ,కొవ్వూరు నియోజకవర్గం , చాగల్లు మండలంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ 2 లో, కొవ్వూరు నియోజకవర్గం కోఆర్డినేటర్ ఎండి ఫసి ఉల్లా బేగ్ పిలుపుమేరకు మంగళవారం స్థానిక వల్లి బేగ్ నివాసంలోసంస్థగత నిర్మాణ కార్యక్రమం లో భాగంగా ఏ ఐ సిసి కార్యదర్శి అబ్జర్వర్ అంబ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం రావాలని ఆమె నియోజవర్గ బ్లాక్ 2 కార్యకర్తలకు నాయకులకు సూచనలు ఇవ్వడం జరిగినది. నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధర్యంలో జరిగినటువంటి ఈ కార్యక్రమ బ్లాక్ 2 ప్రాంతీయ సంస్థ గత నిర్మాణం కోసం నిర్మాణం కోసం ప్రతి కార్యకర్త వివిధ హెూదాలో నాయకులు కార్యకర్తలకు జిల్లా అధ్యక్ష ఎన్నికల కార్యకర్తల నాయకుల అభిప్రాయాలు సేకరించి ఏఐసీసీ కి పంపించడం కొరకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గంలో బ్లాక్ 2 అధ్యక్షులు ఎస్ బాల వీర్రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టీ కే విశ్వేశ్వర రెడ్డి, ఉభయగోదావరి జిల్లాల మాజీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎండి రఫీ ఉల్లా బేగ్ చాగల్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మట్టా సుబ్బారావు, తూర్పుగోదావరి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు శాఖ పుల్లారావు, కొవ్వూరు మండల అధ్యక్షులు సుంకర కృష్ణ , కొవ్వూరు టౌన్ అధ్యక్షులు బచ్చు బుజ్జి బాబు , ఉపాధ్యక్షులు కొక్కిరపాటి బుల్లి స్వామి నియోజవర్గ నియోజవర్గ ఎస్సీ సెల్ గల్లా భాస్కరరావు చాగల్లు మండల ఎస్సీ సెల్ రాయుడు కిషోర్ గ్రామ ఎస్సీ సెల్ బర్రె నాగేశ్వరరావు తాళ్లపూడి మండలం సాయన్న సుబ్బారావు జిల్లా యూత్ నాయకులు అందే నాగభూషణం జిల్లా నాయకుల జేటి రామారావు వీరభద్ర రావు గ్రామ అధ్యక్షులు మీసాల సత్యనారాయణ పాలకుర్తి ప్రభాకర్ రావు జిల్లా నాయకులు నియోజవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

# జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పట్టణంలో ఏబీఎన్ మరియు పి ఆర్ ఆర్ కళాశాల ఎకో క్లబ్ మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ సంయుక్తంగా డిసెంబర్ 2025లో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవంను మంగళవారం భవ్యంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ పై అవగాహన పెంపు లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని కాలేజ్ ప్రాంగణంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని విజయవంతం చేశారు.కార్యక్రమంలో ప్రధాన అతిథిగా పాల్గొన్న ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రామ్మోహన్ కాలుష్య ప్రభావాలు, పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యత గురించి సుస్పష్టంగా వివరించారు. పరిశ్రమలు, వాహనాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు కారణంగా పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడంలో ప్రతి విద్యార్థి తన వంతు పాత్ర పోషించాల్సిన అవసరాన్ని ఆయన తెలియజేశారు .వైస్ ప్రిన్సిపాల్ వై. రమేష్ మాట్లాడుతూ 1984 డిసెంబర్ 02 అర్థ రాత్రి యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ లో మిథైల్ ఇసో క్యానతే మైక్రో అను విష వాయువు లీకై సుమారు మూడువేల ఎనిమిదివందలాల్ మంది చనిపోయి భోపాల్ లో జరిగిన ఈ దుర్ఘటన మరెప్పుడు ఎక్కడ జరుగకుండా భారత ప్రభుత్వమూ ఈ డిసెంబర్ రెండు తారీఖున జాతీయ కాలుష్య నివారణా దినోత్సవం ను జరుపుకొనుట ద్వారా , కాలుష్య నియంత్రణలో మనమందరం భాగ స్వాములుకావాలి అని . పర్యావరణ రక్షణ కోసం చిన్నచిన్న అలవాట్లు కూడా ఎంతో ప్రభావవంతంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు.ఎన్ ఎ ఎ సి కోఆర్డినేటర్ పి. శ్రీనివాస్ ప్రవీణ్ పర్యావరణ అవగాహనకు సంబంధించిన నాణ్యతా ప్రమాణాలు, విద్యాసంస్థల బాధ్యతలపై విలువైన సూచనలు చేశారు.అదనంగా, ఎకో క్లబ్ కో-ఆర్డినేటర్ బి. రత్న దీపిక విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. కాలుష్య నియంత్రణ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి విద్యార్థి పాత్ర ఎంత కీలకమో తెలియజేశారు. విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలతో పోస్టర్లను



తయారు చేయాలని, అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆమె ప్రోత్సహించారు.ప్లేస్మెంట్ ఆఫీసర్ కె. సురిబాబు పరిశ్రమలు గ్రీన్ పాల సీలను ఎలా అమలు చేస్తున్నాయో, విద్యా ర్థులు పర్యావరణ అనుకూల ప్రవర్తనతో సమాజానికి ఎలా తోడ్పడగలరో వివరించారు.డిపార్ట్మెంట్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ అధ్యాపకులు కాలుష్య నియంత్రణ పద్ధతులు, జీవ వైవిధ్య పరిరక్షణ, మరియు సస్టైనబుల్ డెవలప్మెంట్ పై విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు కూడా కాలుష్య నియంత్రణపై తమ అభిప్రాయాలు, అవగాహనను ప్రసంగాల రూపంలో వెల్లడించారు. అదేవిధంగా, వివిధ రకాల పోస్టర్లను ప్రదర్శిస్తూ కాలుష్యం రకాలూ నియంత్రణ పద్ధతులూ ఆకర్షణీయంగా వివరించారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రామ్మోహన్ ఫీడ్బ్యాక్ ఇస్తూ, విద్యార్థులు చూపిన సృజనాత్మకతను అభినందిం చారు. పర్యావరణ రక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని సమాజంలో మార్పును తీసుకురావాలని విద్యార్థులను ఆయన ఉత్సాహపరిచారు.

# బొమ్మిలింగం రూటు బస్సుకు త్రుటిలో తప్పిన ప్రమాదం

**మార్కాపురం డిసెంబర్ 2**
**నీలగిరి వార్తా ప్రతినిధి**








ప్రకాశం జిల్లా కంభం నుండి బొమ్మిలింగం వైపు ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సుకు మంగళవారం త్రుటిలో ప్రమాదం తప్పిన సంఘటన చోటుచేసుకుంది. కాకర్ల చెరువు కట్ట రోడ్డు పక్కన ప్రయాణిస్తున్న సమయంలో, రోడ్డుపై పశువులు దాటు తుండటంతో వాటిని తప్పించబోయిన డ్రైవర్ బస్సును అడ్డం తీసుకెళ్లాడు. ఈ క్రమంలో బస్సు వెనుక టైరు రోడ్డు అంచుని దాటి భూమిలోకి దిగిపోవడంతో ప్రయాణికులు భయాందోళనకు గుర య్యారు. అదృష్టవశాత్తూ, డ్రైవర్ సమయస్ఫూర్తితో పెద్ద ప్రమాదం తప్పి, ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడ్డారు. ఉచి త బస్సు ప్రయాణంరద్దీ పెరుగు దలతో సవాళ్లు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం అమల్లోకి వచ్చిన తర్వాత బస్సుల్లో ప్రయాణికుల రద్దీ గణనీయంగా పెరిగింది. అయితే దానికి తగ్గట్టుగా కొత్త బస్సులను పెంచకపోవడం, పాత బస్సులను కొనసాగించడం వల్ల సేవలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తాజాగా వరుసగా చోటుచేసుకుంటున్న బస్సు ప్రమాదాలు ప్రయాణికుల్లో భయాందోళనలను పెంచుతున్నాయి. ఈ రోజు జరిగిన ఈ ఘటన కూడా ప్రజలను ఆందోళనకు గురి చేసింది.

**ప్రజల డిమాండ్:**

కొత్త బస్సులు ప్రవేశపెట్టాలి.ప్రస్తుతం పాత బడ్డ బస్సులతోనే సేవలు కొనసాగిం చడం వల్లే ఇటువంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం అయినా ఇప్పటికైనా పాత బస్సుల స్థానంలో కొత్తవాటిని ప్రవేశపెట్టాలని, ఆర్టీసీ సేవలపై ప్రజల్లో ఉన్న భయాన్ని పోగొట్టాలని కోరుతున్నారు.

# గంజాయి డాన్ కామాక్షమ్మకు చెక్

## ఆమె ఐదు ఇళ్లను నేలమట్టం చేసిన జనం

**నెల్లూరు,డిసెంబర్ 2 (తూర్పు ఉదయం ప్రతినిధి)**

నెల్లూరులో సీపీఎం నేత హత్య కేసులో ప్రధాన నిందితురాలు, గంజాయి మాఫియా లేడీ డాన్ కామాక్షమ్మకు చెందిన ఐదు ఇళ్లను మంగళవారం స్థానికులు నేలమట్టం చేశారు. నేరస్తులను పెంచి పోషించడంతోపాటు గంజాయి మాఫియా నడుపుతూ.. కామాక్షమ్మ తమను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేసిందని ఈ సందర్భంగా స్థానికులు మండిపడ్డారు. తమ పిల్లలకు గంజాయి అలవాటు చేసి.. వారి జీవితాలతో చెలగాటం ఆడిందని వారు వాపోయారు. ఇదేమిటని ప్రశ్నించిన వారిపై ఆమె అనుచరులు తీవ్రంగా దాడి చేయడమే కాకుండా హత్యాయత్నాలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచలయ్య హత్య కేసులో కామాక్షమ్మతోపాటు ఇతర నిందితులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.స్థానిక ఆర్డీటీ కాలనీలో కూల్చివేసిన ఇళ్లలో కామాక్షమ్మ తన తల్లి సోదరులతో నివాసం ఉంటుంది. ఈ కాలనీలోని నివాసాలను కేంద్రంగా చేసుకుని ఆమె పలు అరాచకాలకు పాల్పడిందని స్థానికులు వివరించారు. సీపీఎం నేత పెంచలయ్య హత్య కేసులో ప్రధాన నిందితులంతా కామాక్షమ్మతోపాటు ఆమె అనుచరులేనని స్థానికులు వివరిస్తున్నారు. కొన్ని ఏళ్లుగా కామాక్షమ్మతోపాటు ఆమె అనుచరులు ఇక్కడే ఉంటూ.. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు.

# తోట రామకృష్ణ ఆధ్వర్యంలో కోటి సంతకాల కార్యక్రమం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మెడికల్ కాలేజిలు ప్రవేటికరణ ని వ్యతిరేకిస్తూ, కోటి సంతకాల సేకరణ లో భాగంగా, జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కొవ్వూరు నియోజక వర్గ వైకాపా సమన్వయ కర్త తలారి వెంకట్రావు ఆదేశాల తో పెద్దేవం లో వైకాపా నాయకులు తోట రామకృష్ణ అద్వర్యం లో సంతకాల సేకరణ జరిగింది. కేవలం పెద్దేవం గ్రామంలో ఇప్పటి వరకు 4500 వరకు సంతకాల సేకరణ జరిపామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజి ల ప్రవేటికరణ ఆపాలి అంటూ వైకాపా నాయకులు వినాధాలు చేశారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు బట్టు సుబ్బారావు, కోడి గంగరావు, నరాలశెట్టి రామకృష్ణ, బెజవాడ వీర్రాజు, వై.కృష్ణార్జునుడు, యాండపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రోటోకాల్ వివాదం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి పెద్దెవం గ్రామంలో ఎమ్మెల్యే డ్రైన్ శంఖుస్థాన కార్యక్రమాలు చేపట్టిన నేపథ్యం లో స్థానిక సర్పంచ్ తీగిరిపల్లి వెంకట్రావు కు ప్రోటోకాల్ లేకుండా చేయటం పట్ల వైకాపా నాయకులు, ఉపసర్పంచ్ తోట రామ కృష్ణ పేర్కొన్నారు. తీర్మానాలు లేకుండా పనులు చేస్తున్నట్లు వైకాపా నాయకులు మభ్య పెడుతున్నారని ఎమ్మెల్యే వ్యాఖ్యానించడాన్ని కూడా ఆయన వ్యతిరేకించారు. ఎన్డీయే కూటమి లోని జనసేన పార్టీ కార్యకర్తలు కోరగా పార్టీ లకి అతీతంగా సచివాలయం ఎదురుగా డ్రైన నిర్మాణానికి తీర్మానం ఇచ్చి పనులు తామే చేపట్టిన పనిని వంక పెట్టి అపిన ఘనత ఎన్డీయే పార్టీదేనని తోట గుర్తు చేశారు. గ్రామంలో ఒకసారి శంఖుస్థాపన చేసిన పనులకు మరో సారి శంఖుస్థాపన చేసిన ఘనత కూడా టీడీపీ దే నని తోట అన్నారు. తీర్మానాలు లేకుండా భూమి పూజ చేసిన ఘనత కూడా ఎన్డీయే పార్టీదేనని, దీనికి 8 వార్డులో ఎంపీ వచ్చిన సందర్భం లో శిలాఫలకం వేసి నేటికీ పనులు ప్రారంభించిన సంఘటనే ఉదాహరణ అని అన్నారు. గ్రామ ప్రధమ పౌరుడు సర్పంచ్ కి ప్రోటోకాల్ అవమానం పట్ల జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు బట్టు సుబ్బారావు, కోడి గంగరావు, నరాలశెట్టి రామకృష్ణ, బెజవాడ వీర్రాజు, వై.కృష్ణార్జునుడు, యాండపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనులను పరిశీలించిన టీడీపీ నాయకుడు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామంలో తూర్పు చెరువు వెనకాల ఉన్న పొలాలకు వెళ్లే రోడ్డు ఇరువైపులా మొక్కల పెరిగిపోయి రైతులకు ఇబ్బందిగా ఉండటం ఉపాధి హామీ పథకం వాళ్లచే మంగళవారం క్లీన్ చేయించడం జరిగింది ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ పనిచేసే వారిని కలిసి పలు జాగ్రత్తలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా అధ్యక్షుడు సిరిబొమ్మల నరేష్ రైతులు పాల్గొన్నారు.



# ఇమ్రాన్ పరిస్థితిపై ఆందోళన

## రోడ్డుపైకి వచ్చిన పార్టీ కార్యకర్తలు

## రావల్పిండిలో ఆందోళనలు..నిషేధాజ్ఞలు అమలు

**లాహోర్,డిసెంబర్ 2 (తూర్పు ఉదయం ప్రతినిధి)**

పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ మృతి చెందినట్లు వస్తోన్న వార్తల నేపథ్యంలో పాక్‌లో ప్రజాందోళన మిన్నంటింది. ఇమ్రాన్ ఖాన్‌ను ఎందుకు దాస్తున్నారంటూ ప్రజలు రోడ్డెక్కింది ఆందోళనకు దిగారు. దీంతో రావల్పిండిలో తీవ్ర ఉద్రిక్త పరిస్తితులు ఏర్పడ్డాయి. అయితే ఇమ్రాన్ మృతిని ఆ దేశ ప్రభుత్వం ఖండించిన సంగతి తెలిసిందే. అయితే ఇమ్రాన్‌ఖాన్‌ను చూసేందుకు ఆయన కుటుంబసభ్యులను అనుమతించకపోవడం, అతని ఆరోగ్య పరిస్థితిపై ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో ఇమ్రాన్ పార్టీ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ కార్యకర్తలు దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. మంగళవారం మాజీ ప్రధానికి అనుకూలంగా భారీ ర్యాలీకి రంగం సిద్ధం చేశారు. ఆందోళనకారులను అడ్డుకొనేందుకు ప్రభుత్వం రావల్పిండిలో సెక్షన్ 144 విధించింది. ప్రజా భద్రత దృష్ట్యా బుధవారం వరకు అన్ని బహిరంగ సభలు, ర్యాలీలు నిషేధిస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. కొన్ని గ్రూపులు రావల్పిండిలో శాంతిభద్రతలకు భంగం కలిగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీ వెల్లడించింది. ఈ పరిణామాల వేళ ఇమ్రాన్‌ఖాన్ కుమారులు ఖాసీం, సులేమాన్ మీడియాతో మాట్లాడుతూ.. తమ తండ్రి విషయంలో ఏదో జరగకూడనిది జరిగినట్లు అనుమానం వ్యక్తంచేశారు. ఆయన సురక్షితంగా ఉన్నారా, లేదా? ఆరోగ్యంగా ఉన్నారా, మరణించారా అనే విషయాలు వెల్లడించకుండా జైలు అధికారులు తమను మానసికంగా హింసిస్తున్నారన్నారు.

# వన్డేలలో అత్యధిక సిక్సర్లు కొట్టి ప్రపంచ రికార్డు




టీమిండియా ఓపెనర్ రోహిత్ శర్మ ఇప్పుడు వన్డే ఇంటర్నేషనల్స్ లో చరిత్రలో అరుదైన ఘనత సాధించాడు. 50 ఓవర్ల ఫార్మాట్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్‌గా నిలిచాడు. రోకో వన్డే కెరీర్ ఏంటని ప్రశ్నించే వారికి దిగ్గజాలు వారి బ్యాటుతోనే సమాధానం చెబుతున్నారు. కుర్రాళ్ల కంటే వేగంగా, నిలకడగా పరుగులు సాధిస్తున్నారు. క్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి వన్డేలో హిట్ మ్యాన్ రోహిత్ శర్మ ఈ ఘనత సాధించాడు. 19.4వ బంతిని రోహిత్ సిక్సర్ కొట్టాడు. మార్కో జాన్సన్ వేసిన బంతిని సిక్సర్ గా మలచడంతో ఇది రోహిత్ కెరీర్ లో 352వ సిక్స్. తద్వారా షాహిద్ అఫ్రిది రికార్డును బద్దలుకొడుతూ భారత ఓపెనర్ సిక్సర్ల కింగ్ గా మారాడు. అభిమానులు ముద్దుగా పిలుచుకునే 'హిట్‌మన్' తొలి వన్డేలో సఫారీ బౌలర్ మార్కో జాన్సెన్‌పై తన 352వ సిక్స్ కొట్టాడు. ఇటీవల జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత బ్యాటింగ్ లైనప్‌ను బాగా ఇబ్బంది పెట్టిన జాన్సెన్ బౌలింగ్ లో బౌండరీ దాటించి వన్డే చరిత్రలో అరుదైన బ్యాటర్ అయ్యాడు. సుబ్రాయెన్ బౌలింగ్ లో రోహిత్ వరుసగా రెండో సిక్సర్ కొట్టాడు. దాంతో రోహిత్ ఇప్పుడు వన్డేల్లో అత్యధిక సిక్సర్లు బాదిన అఫ్రిది రికార్డును సమం చేశాడు. డీప్ మిడ్-వికెట్ వైపు నెయిల్ స్లాగ్-స్వీప్‌తో సిక్సర్ బాదేశాడు. బ్రాయెన్ బౌలింగ్ లో ఓవర్ తొలి బంతిని రోహిత్ సిక్సర్ గా మలిచాడు. ఆఫ్ స్టంప్ నుండి బాగా దూరంగా వెళ్తున్న బంతిని రోహిత్ స్లాగ్-స్వీప్‌లోకి చేరుకుని మిడ్ వికెట్ మీదుగా సిక్స్ కొట్టాడు. వన్డేల్లో రోహిత్ కిది 350వ సిక్స్. ఈ మ్యాచులో హిట్ మ్యాన్ తన ఫాం కొనసాగించాడు. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన చివరి రెండు వన్డేలో కీలక ఇన్నింగ్సులు ఆడిన రోహిత్ దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి వన్డేలోనూ వరుస హాఫ్ సెంచరీతో రాణించాడు. కేవలం 43 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన రోహిత్ శర్మ స్కోరు వేగాన్ని పెంచే క్రమంలో ఔటయ్యాడు. మార్కో జాన్సెన్ బౌలింగ్ లో ఎల్బీడబ్ల్యూ అయ్యాడు. 51 బంతుల్లో 57 పరుగులు చేసి రెండో వికెట్ రూపంలో హిట్ మ్యాన్ నిష్క్రమించాడు. అయితే కోహ్లీతో కలిసి రెండో వికెట్ కు శతక (136 పరుగుల) భాగస్వామ్యం నెలకొల్పాడు.

## అర్జున్ టెండూల్కర్ ఆల్ రౌండర్ షో



క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ ఆల్-రౌండర్‌గా తన ఆటతీరుతో ఆకట్టుకుంటున్నాడు. దేశీయ టీ20 టోర్నమెంట్ అయిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో గోవా జట్టు తరఫున ఆడుతున్న అర్జున్, మధ్యప్రదేశ్‌పై జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. ఈ లెఫ్ట్ హ్యాండ్ బౌలర్ పవర్‌ప్లేలో అద్భుతమైన స్పెల్‌తో కీలక వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి జట్టును కట్టడి చేయడంలో ముఖ్యపాత్ర పోషించాడు. గోవా జట్టు ఈ మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. అర్జున్ బౌలింగ్, బ్యాటింగ్‌తో ఈ సీజన్‌లో గోవా తమ రెండో విజయాన్ని నమోదు చేసింది. మధ్యప్రదేశ్ మొదట బ్యాటింగ్ చేసి 170 పరుగులు చేసింది. కానీ అర్జున్ టెండూల్కర్ పవర్‌ప్లేలో వేసిన కీలకమైన స్పెల్ కారణంగా వారు మరింత పెద్ద స్కోరు చేయలేకపోయారు. గోవా తరఫున తొలి ఓవర్‌ను వేసిన అర్జున్, ఐదో బంతికే శివాంగ్ కుమార్ను డకౌట్ చేసి ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాతి ఓవర్‌లోనే మరో కీలక వికెట్ అంకుష్ సింగ్ను కూడా అవుట్ చేశాడు. చివరి ఓవర్లలో కొంచెం ఎక్కువ పరుగులు ఇచ్చినా, అతను వెంకటేష్ అయ్యర్‌ను కేవలం 6 పరుగులకే అవుట్ చేసి తన మూడో వికెట్‌ను సాధించాడు. ఈ మ్యాచ్‌లో గోవా తరఫున బెస్ట్ బౌలింగ్ పర్ఫామెన్స్ (3 వికెట్లు) చేసింది అర్జున్ టెండూల్కరే. మధ్యప్రదేశ్ తరఫున హర్‌ప్రీత్ సింగ్ అజేయంగా 80 పరుగులు చేయగా, కెప్టెన్ రజత్ పాటిదార్ 29 పరుగులు, ఆఖర్లో అంకిత్ వర్మ 4 సిక్సర్ల సహాయంతో 34 పరుగులు చేశారు. మధ్యప్రదేశ్ విధించిన 170 పరుగుల లక్ష్యాన్ని గోవా 18.3 ఓవర్లలో సులభంగా ఛేదించింది. బౌలింగ్‌లో అద్భుత ప్రదర్శన తర్వాత, అర్జున్ టెండూల్కర్ ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్‌గా కూడా బరిలోకి దిగాడు. బ్యాటింగ్‌కు రాగానే మూడు ఫోర్లు కొట్టి దూకుడు చూపినా, 16 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద తిరుపరేష్ సింగ్ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. ఆ తర్వాత అభినవ్ తల్వారేజా, కెప్టెన్ సుయష్ ప్రభుదేసాయి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. వీరిద్దరూ కలిసి 66 బంతుల్లో 89 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. కెప్టెన్ సుయష్ ప్రభుదేసాయి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి అజేయంగా 75 పరుగులు చేశాడు. చివర్లో లలిత్ యాదవ్ తో కలిసి కేవలం 27 బంతుల్లో 57 పరుగులు జోడించి జట్టుకు విజయాన్ని అందించాడు. ఈ విజయంతో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో గోవా తమ రెండో విజయాన్ని నమోదు చేసుకుంది.




## చరిత్ర సృష్టించిన అభిషేక్ శర్మ

టీమిండియా స్టార్ ఓపెనర్, సన్‌రైజర్స్ హైదరాబాద్ విధ్వంసకర బ్యాటర్ అభిషేక్ శర్మ చరిత్ర సృష్టించాడు. టీ20ల్లో 19 బంతుల్లోపు 7 హాఫ్ సెంచరీలు నమోదు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ టోర్నీలో భాగంగా ఉప్పల్ వేదికగా బరోడాతో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ తరఫున 18 బంతుల్లో హాఫ్ సెంచరీ నమోదు చేయడం ద్వారా ఈ ఫీట్ సాధించాడు.ఐపీఎల్ హోమ్ గ్రౌండ్ అయిన ఉప్పల్‌లో అభిషేక్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. 19 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లతో 50 పరుగులు చేసి లింబానీ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. గత ఆదివారం బరోడాతో జింఖాన మైదానంలో జరిగిన మ్యాచ్‌లో అభిషేక్ శర్మ భారీ శతకంతో చెలరేగాడు. 52 బంతుల్లో 148 పరుగులు చేశాడు. అదే జోరును తాజా మ్యాచ్‌లోనూ చూపించాడు.టీ20ల్లో అభిషేక్ శర్మకు 19 బంతుల్లోపు ఇది ఏడో హాఫ్ సెంచరీ. అయితే ఇందులో మూడు హాఫ్ సెంచరీ పంజాబ్ తరఫున సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోపీలోనే నమోదు కాగా.. మరో మూడు ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున వచ్చాయి. భారత్ తరఫున ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 17 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ ఏడు హాఫ్ సెంచరీలు కూడా 2024 తర్వాతే నమోదు కావడం గమనార్హం.ఈ ఏడు హాఫ్ సెంచరీలను అభిషేక్ శర్మ 12, 14, 16, 17, 19 బంతుల్లో సాధించాడు. ఈ క్రమంలో అభిషేక్ శర్మ.. కీరన్ పోలార్డ్ ఆల్‌టైమ్ రికార్డ్‌ను అధిగమించాడు. కీరన్ పొలార్డ్ 14, 17, 17, 18, 19, 19 బంతుల్లో 6 హాఫ్ సెంచరీలు నమోదు చేయగా.. ట్రావిస్ హెడ్ 16, 16, 17, 18, 19 బంతుల్లో 5 హాఫ్ సెంచరీలు నమోదు చేశారు.ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా విధ్వంసంతో బరోడా 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. అభిషేక్ శర్మకు తోడుగా అన్మోల్‌ప్రీత్ సింగ్(32 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 69) హాఫ్ సెంచరీతో సత్తా చాటడంతో ముందుగా బ్యాటింగ్ చేసిన పంజాబ్ 8 వికెట్లకు 222 పరుగులు చేసింది. అనంతరం బరోడా 19.1 ఓవర్లలో 3 వికెట్లకు 224 పరుగులు చేసి గెలుపొందింది. హార్దిక్ పాండ్యా(42 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 77 నాటౌట్), శివాలిక్ శర్మ(31 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 47 నాటౌట్) పరుగులతో రాణించాడు.

## రెండో వన్డేకు అంతా రెడీ
## మళ్లీ రో-కోపైనే అందరి కళ్లు!

మరో ఆసక్తికర పోరుకు సిద్ధం నేడు రాయ్‌పూర్ వేదికగా రెండో వన్డే సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో శుభారంభం చేసిన టీమిండియా.. మరో ఆసక్తికర పోరుకు సిద్దమైంది. నేడు రాయ్‌పూర్ వేదికగా జరిగే రెండో వన్డేలో ఇరు జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. తొలి వన్డే తరహాలోనే రెండో మ్యాచ్‌లోనూ విజయం సాధించి మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసం చేసుకోవాలని టీమిండియా భావిస్తోంది. తద్వారా ఆఖరి మ్యాచ్‌లో బెంచ్ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలనే యోచనలో ఉంది. మరోవైపు తొలి వన్డేలో తృటిలో విజయాన్ని చేజార్చుకున్న సౌతాఫ్రికా.. రెండో మ్యాచ్‌లో విజయం సాధించి సిరీస్ రేసులో నిలవాలనే పట్టుదలతో ఉంది. తొలి మ్యాచ్‌లో కోహ్లి సెంచరీతో చెలరేగడం.. రోహిత్ శర్మ హాఫ్ సెంచరీతో సత్తా చాటడంతో అప్‌కమింగ్ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.ఇప్పటికే ఇరు జట్లు రాయ్‌పూర్ చేరుకొని ప్రాక్టీస్ కూడా మొదలుపెట్టాయి. అయితే తొలి వన్డేలో రిషభ్ పంత్‌ను పక్కనపెట్టి రుతురాజ్ గైక్వాడ్‌ను ఆడించడం విమర్శలకు దారి తీసింది. ఈ అవకాశాన్ని రుతురాజ్ గైక్వాడ్ సద్వినియోగం చేసుకోలేకపో యాడు. అతను దేశవాళీ క్రికెట్ ఫామ్‌ను కొనసాగించ లేకపో యాడు. అయితే రుతురాజ్ గైక్వాడ్‌కు మరో అవకాశం ఇస్తారా? లేక రిషభ్ పంత్‌ను తుది జట్టులోకి తీసుకొస్తారా? అనేది చూడాలి. ఒకవేళ పంత్‌ను ఆడించాలనుకుంటే రుతురాజ్ బెంచ్‌కు పరిమి తమవుతాడు. ఈ ఒక్క మార్పు మినహా తుది జట్టును మార్చే అవ కాశాలు లేవు.ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ బరిలోకి దిగనున్నారు. తొలి వన్డేలో యశస్వి జైస్వాల్ నిరాశపర్చాడు. శుభ్‌మన్ గిల్ గైర్హాజరీలో అతనికి వచ్చిన అవకాశాన్ని చేజార్చుకున్నాడు.







# బంధం ఉన్నంత వరకే కొనసాగుతుంది రాజ్‌నిడుమోరు మాజీ భార్య శ్యామాలి

తెగించిన వ్యక్తులు దానికి తగినట్లుగానే వ్యవహరిస్తారని దర్శకుడు రాజ్ నిడిమోరు, నటి సమంత వివాహబంధంపై రాజ్ మాజీ భార్య శ్యామాలి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నో రోజులుగా వస్తోన్న రూమర్స్‌కు చెక్ పెడుతూ దర్శకుడు రాజ్ నిడిమోరు, నటి సమంత వివాహబంధంతో ఒక్కటయ్యారు. ఈ జంటకు నెటిజన్లు, సెలబ్రిటీలు శుభాకాంక్షలు తెలుపుతోన్న వేళ.. రాజ్ మాజీ భార్య శ్యామాలి పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఎప్పుడూ తన ఆలోచనలను సోషల్ మీడియా వేదికగా పంచుకునే ఆమె తాజాగా ఒక పోస్ట్‌ను షేర్ చేశారు. 'ఈ అనంత విశ్వంలో మనం ఒక మూల ఉన్నాం' అని అర్థం వచ్చేలా ఒక ఇమేజ్ షేర్ చేశారు. రాజ్ - సమంతల వివాహం జరిగిన రోజు సోమవారం కూడా శ్యామాలి పెట్టిన పోస్ట్ చర్చనీయాంశంగా మారింది. తెగించిన వ్యక్తులు దానికి తగినట్లుగానే వ్యవహరిస్తారని ఆమె రాసుకొచ్చారు. అలాగే, మనతో రుణం ఉన్నంత వరకే బంధాలు అన్నీ ఉంటాయి. రుణం తీరిన తర్వాత బంధం శాశ్వతంగా దూరమవుతుందని శ్యామాలి ఐదు రోజుల క్రితం తన ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు.





## సమంత దంపతులు అమెరికాలో సెటిల్ అవుతారా?

రాజ్, సమంతల వివాహంపై గతంలో జ్యోతిష్యుడు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.2023 జూన్ 27న ఆయన చేసిన ట్వీట్‌లో .. సమంత 2024లో ప్రేమలో పడుతుంది, 2025లో రెండో పెళ్లి చేసుకుంటుంది, 2026లో భర్తతో కలిసి అమెరికాలో సెటిల్ అవుతుందని పేర్కొన్నారు. ఈ జోష్యంలో ముందటి రెండు విషయాలు నిజమవడంతో, ఇప్పుడు మూడో అంశం సమంత 2026లో అమెరికాకు వెళ్లి సెటిల్ అవుతుందా? అని నెటిజన్స్ ముచ్చటించుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రశాంత్ కినీ కూడా తాజాగా స్పందిస్తూ, సమంత విషయంలో నేను చెప్పిన జ్యోతిష్యం నిజమైంది అని మరోసారి పోస్ట్ చేశారు. అయితే సమంత 2026లో అమెరికాలో సెటిల్ అయితే?ఆమె సినిమాలకు గుడ్‌బై చెబుతుందా? ఇకపై టాలీవుడ్ ప్రాజెక్టుల్లో కనిపించదా? అంటూ అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## సెలబ్రిటీలు మరణిస్తే ఇంత దిగజారుడా ఇదేం జర్నలిజం అంటూ వాపోయిన జాన్వీ

సెలబ్రిటీలు మరణించినప్పుడు మీడియా వ్యవహరిస్తోన్న తీరుపై నటి జాన్వీకపూర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. తన తల్లి శ్రీదేవి మరణించినప్పుడు అందరూ తనను టార్గెట్ చేశారని బాధ పడ్డారు. కొందరు తన మాటలను మీమ్స్‌గా కూడా ఉపయోగించుకున్నారని అవి చూసినప్పుడు కలిగిన బాధ మాటల్లో వర్ణించలేనని అన్నారు. తాజాగా లెజెండరీ నటుడు ధర్మేంద్ర మృతి చెందినప్పుడు కూడా మీడియా అత్యుత్సాహం చూపించిందని అది నిజమైన జర్నలిజం కాదని జాన్వీ అసహనం వ్యక్తంచేశారు.తన తల్లి మరణించినప్పుడు టీవీ చూడడానికి కూడా భయం వేసిందని జాన్వీ అన్నారు. అమ్మ మరణంపై ఎన్నో అవాస్తవాలు రాశారు. ఒక కూతురుగా ఎంతో గందరగోళానికి గురయ్యాను. ఎప్పటికీ కోలుకోలేనేనని భయపడ్డా. ఆ తర్వాత అన్నీ అర్థం చేసుకొని నా పనిపై దృష్టిపెట్టాను అని జాన్వీ చెప్పారు. తాను ఇండస్ట్రీలోకి రావడానికి కొన్ని నెలల ముందే మా అమ్మ ఈ లోకాన్ని విడిచిపెట్టింది. నా తొలి చిత్రం ప్రచారంలో నేను మా అమ్మను గుర్తుచేసుకుంటూ చెప్పిన మాటలపై కొందరు మీమ్స్ చేశారు. నన్ను టా÷-గ్గ్ం÷ట్ చేసి మాట్లాడేవారు. అవి చూసి కొన్ని రోజులు అన్నిటికీ దూరంగా ఉన్నాను. ఆ కాలాన్ని నేను ఇప్పటికీ మర్చిపోలేను. ఆ సమయంలో నేను ఏది చెప్పినా అది అందరికీ తప్పుగానే అనిపించేది. తల్లి మరణంపై కుమార్తె బాధ పడితే దాన్ని కూడా అపహాస్యం చేస్తారని ఎవరైనా ఊహించగలరా. ధర్మేంద్ర విషయంలో కొందరు మరింత దిగజారి ప్రవర్తించారు. సెలబ్రిటీల విషయంలో ఇలా జరగడం ఇదే తొలిసారి కాదు.. వ్యూస్, లైక్స్ కోసం ఇష్టం వచ్చింది రాస్తున్నారు. ఇలాంటి ధోరణిని ప్రోత్సహించకూడదని జాన్వీ అన్నారు.



## యానిమల్ ఛాన్స్ వచ్చివుంటే తిరస్కరించే దాన్ని: రసిక దుగల్

బాలీవుడ్ నటి రసిక దుగల్ మరోసారి తన సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచింది. పితృస్వామ్యాన్ని ప్రోత్సహించే సినిమాలను తాను ఎప్పటికీ అంగీకరించబోనని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా బాలీవుడ్‌లో భారీ విజయం సాధించిన 'యానిమల్' వంటి సినిమా ఆఫర్ తనకు వస్తే తాను 'నో' చెప్పేదానినని తెలిపింది. 'మిర్జాపూర్', 'ఢిల్లీ క్రైమ్' వంటి పాపులర్ వెబ్ సిరీస్‌లతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రసిక దుగల్.. సినిమాలను ఎంచుకునే విషయంలో తన విధానాన్ని తాజాగా ఒక ఇంటర్వ్యూలో పంచుకుంది. నేను ఎంచుకునే ప్రతి సినిమా యొక్క రాజకీయాలు నాకు చాలా ముఖ్యం. కేవలం పైపైన చూడడం కాకుండా, అది నా నిర్ణయాలకు మూలస్తంభంగా నిలుస్తుంది. ఒకవేళ నాకు 'యానిమల్' వంటి సినిమాలో అవకాశం వచ్చి ఉంటే దానికి నేను ఖచ్చితంగా 'నో' చెప్పేదాన్ని.



## అడల్ట్ కామెడీతో సైక్ సిద్ధార్థ

టాలీవుడ్ యువ నటుడు నందు, యామిని భాస్కర్ జంటగా నటిస్తున్న సినిమా 'సైక్ సిద్ధార్థ'. మీలాంటి యువకుడి కథ అనేది ఉపశీర్షిక. అడల్ట్ కామెడీతో తెరకెక్కుతున్న ఈ మూవీకి వరుణ్ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా ప్రియాంక రెబెకా శ్రీనివాస్, సాక్షి అత్రి, మౌనిక తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నిర్మాత శ్యామ్ సుందర్ రెడ్డితో పాటు నందు కూడా ఈ చిత్ర నిర్మాణంలో భాగస్వామిగా ఉన్నారు. ఈ చిత్రం డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే అడల్ట్ కామెడీగా ఈ చిత్రం రాబోతుందని తెలుస్తుంది. ఎక్కువగా బూతులతోనే ట్రైలర్‌ను నింపేశారు.

